31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 17 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Wednesday, May, 6, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00

బెంగాల్, అసోంలలో..

# ఓట్ చోరీ..

## మరోమారు రాహుల్ విమర్శలు..!



**న్యూఢిల్లీ,మే5:** బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ ఒప్పందాలపై..

# సీబీఐ విచారణ



## బీఆర్ఎస్ సర్కార్‌ను టార్గెట్ చేసిన రేవంత్ ప్రభుత్వం..!

- ఛత్తీస్‌గఢ్ పీపీఏ, భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్లపై ప్రధానంగా దర్యాప్తు
- జస్టిస్ మదన్ బి లోకూర్ కమిషన్ నివేదిక ఆధారంగా కేబినెట్ ఆమోదం
- అంతర్రాష్ట్ర అంశాలు ఉన్నందున సీబీఐ విచారణకు మొగ్గు చూపిన ప్రభుత్వం

**హైదరాబాద్,మే,5: తెలంగాణ గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరో గట్టి షాక్ తగిలింది. ఆ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏ), విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న సాయంత్రం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేశారు...**

జస్టిస్ లో కూర్ కమిషన్ నివేదికపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బిలోకూర్ నేతృత్వంలోని విచారణకమిషన్ ఈ అంశంపై సమర్పించిన 114 పేజీల నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌తో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందం, భద్రాద్రి (4/270 మెగావాట్లు), యాదాద్రి (5/800 మెగావాట్లు) థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో అవినీతి, ప్రజాధనం దుర్వినియోగంజరిగాయని ఆరోపణలు ఉన్నాయి.

అడ్వకేట్ జనరల్ నుంచి న్యాయసలహా తీసుకున్న తర్వాతే కేబినెట్ ఈ నిర్ణయానికి వచ్చింది. ఈ ఒప్పందాలలో తెలంగాణ –ఛత్తీస్‌గఢ్ మధ్య అంతర్రాష్ట్ర అంశాలతో పాటు, కేంద్రప్రభుత్వ రంగ సంస్థల ప్రమేయం కూడా ఉన్నందున, సీబీఐ విచారణే సరైనదని కేబినెట్ అభిప్రాయపడింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవ కల తర్వాత రేవంత్ ప్రభుత్వం సీబీఐ దర్యాప్తు కోరిన రెండో ప్రధాన అంశం ఇదే కావడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



## నేడు ఢిల్లీకి రేవంత్ రెడ్డి...

- మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు అనుమతులపై దృష్టి సారించనున్న సీఎం
- కాంగ్రెస్ పెద్దలను కలవనున్న రేవంత్

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు అవసరమైన కేంద్ర అనుమతులపై ఆయన దృష్టి సారించనున్నట్లు సమాచారం. ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు అందాల్సిన నిధులపై విజ్ఞప్తులు చేయనున్నారు.

బెంగాల్లో నేను ఓడిపోలేదు..

# రాజీనామా చేయను...

### బిజెపి కుట్రలతో గెలిచింది.. తొత్తుగా మారిన ఎన్నికల సంఘం ప్రధాన విలన్ ఎన్నికల కమిషనర్.. మమతా బెనర్జీ వ్యాఖ్యలు



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిం దని ఆక్షేపణ తెలిపారు. ఈఎన్నికల్లో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భ వన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్‌షా, ప్రధాని మోడీ లు కలసి కటురలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు.బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు. 16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. కానీ తమ పార్టీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్లను తొలగించిన తర్వాత మార్పు మొదలైనట్లు ఆమె ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను సరైన సీలింగ్ లేకుండానే స్ట్రాంగ్‌రూమ్ లకు తరలించారని,తుది రౌండ్ల కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ హాల్‌లో టీఎంసీ ప్రతినిధులు లేరని ఆమె పేర్కొన్నారు. చిత్రహింసకు గురిచేసినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు.

తమిళనాడు సీఎం పదవికి

## స్టాలిన్ రాజీనామా



చెన్నై :తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. తమిళనాడు ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపారు. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో, దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ద్రావిడ పార్టీలకు భారీ షాక్ తగలడం తెలిసిందే. స్టాలిన్ సమర్పించిన రాజీనామా లేఖను తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంగళవారం ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిం చాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీఈఎ న్నికల్లో అనూహ్యమైన విజయంసాధించి, రాజకీయ సమీకర ణాలను పూర్తిగా మార్చేసింది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 108 సీట్లు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్కుకు కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది.

యూఏఈపై ఇరాన్ దాడులు

# ఖండించిన ప్రధాని మోదీ



డిల్లీ: యూఏఈలోని ఫ్యుజైరా ఆయిల్ హబ్‌పై ఇరాన్ దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఇరాన్ జరిపిన డ్రోన్ దాడుల్లోముగ్గురు భారతీయులు గాయపడ్డారు.ఈ ఘటన పై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. సోషల్ మీడియా వేదికగా దాడుల్ని ఖండిస్తూ మంగళవారం ఒక ప్రకటనవిడుదల చేశారు. "యూఏఈ లోని ఫ్యుజైరా ఆయిల్ హబ్‌పై ఇరాన్ జరిపిన దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయులు గాయపడ్డా రు. పౌరుల్ని, సాధారణ నిర్మాణాల్ని లక్ష్యంగాచేసుకుని దాడులు జరపడం ఆమోదయోగ్యం కాదు.

# తమిళనాడు సీఎంగా దళపతి విజయ్..?

## టీవీకే శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక



చెన్నై: తమిళనాడులో టీవీకే తిరుగులేని విజయం సాధించిన నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. తాజాగా, చెన్నైలోని పనైయూర్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల భేటీ ముగిసింది. ఈ సమావేశంలో భాగంగా విజయ్‌ని శాసనసభా పక్ష నేతగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఇతర పార్టీ సభ్యుల మద్దతుతో మ్యాజిక్ ఫిగర్ చేరుకుంటే విజయ్ ముఖ్య మంత్రి పీఠం ఎక్కేందుకు లైన్ క్లియర్ కానుంది. అయితే, రెండు నియోజవర్గాల నుంచి టీవీకే అధినేత తలపతి విజయ్ పోటీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన పెరంబూరులో సమీప డీఎంకే ప్రత్యర్థి ఆర్‌డీ శేఖర్ పై 53,715 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.



## హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత..

## 6 ఇరాన్ పడవలను ధ్వంసం చేసిన అమెరికా..

వాషింగ్టన్: హర్మూజ్ జలసం ధిలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచే సుకున్నాయి. ఇరాన్‌కు చెందిన ఆరు చిన్న పడవలను ధ్వంసం చేశామని, ఆ దేశం ప్రయోగించిన క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లను అడ్డగించామని అమెరికా సైన్యంప్రకటించింది. కీలకమైన ఈ జలమార్గం ద్వారా నౌకా రవాణాను పునరుద్ధరిం చేందుకు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో ఈ ఆపరేషన్‌ను ప్రారంభించారు.

ప్రభాస్ సినిమా షూటింగ్..

# ఘోర ప్రమాదం..!

## – ఒకరి మృతి –

- షూటింగ్ కు వెళ్తున్న యూనిట్ సభ్యుల కారుకు యాక్సిడెంట్
- డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఒకరి మృతి - మరో ఐదుగురికి తీవ్ర గాయాలు



హైదరాబాద్, : రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామా 'ఫౌజీ' సెట్స్‌లో విషాదం నెలకొంది. ఈఉదయం షూటింగ్ నిమిత్తంవెళ్తున్న యూని ట్ సభ్యుల కారు హైదరాబాద్ శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ప్రమాదానికి గురైంది. కారుఅదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్ట డంతో ఈదుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడిక క్కడే మరణించగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగా త్రులనువెంటనే చికిత్స కోసంసమీప ఆసుపత్రికి తరలించారు. సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్న సమయంలో తమ సహచరుడు మరణించాడనే సమాచారంతో చిత్ర యూనిట్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది.మరోవైపు, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు

# రాజకీయాలు



కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు

వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి...

హనుమకొండ, మే5 : బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

# సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



ఁజగిత్యాల, మే 05,(ప్రజాధర్బార్)జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రజలకు ఆర్థిక సహాయం అందించే పలు పథకాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి ద్వారా పట్టణానికి చెందిన 55 మందికి రూ. 17,04,500 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. అలాగే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాల కింద 180 మంది ఆడబిడ్డలకు మొత్తం రూ. 2.10 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆర్థిక ఇబ్బందులను తగ్గించడంలో సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, ఎమ్మార్వో రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# - ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్





చిట్యాల మే 05 (ప్రజాదర్బార్) రబీ ధాన్యం సేకరణలో భాగంగా మిల్లుల వద్ద అన్లోడింగ్ పెంచాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ ఆదేశించారు. మంగళవారం ఆయన చిట్యాల మండలం, పెద్దకాపర్తి లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెదకాపర్తి కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన దాన్యం వివరాలు, హమాలీలు,ట్రక్ షీట్లు,మిల్లుల ట్యాగింగ్ చేసిన వాహనాలు,టార్పాలిన్లు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ఇప్పటివరకు ఈ కేంద్రానికి 25 వేల క్వింటాళ్ల దాన్యం వచ్చిందని, ఇందులో 7000 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని, ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని, ఇంకా కొనుగోలు కేంద్రంలో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషన్ మాట్లాడుతూ ట్యాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం కావాలని,కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు డ్రయ్యర్లు,శుభ్రపరిచే విధానాలను అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగుల వివరాల ను,టార్పాలిన్లను అడిగారు. అవసరమైతే ఇంకా కొన్ని టార్పాలిన్లు కొనుగోలు కేంద్రాలలో పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమిషనర్ వట్టిమర్తిలో ఉన్న సిద్ధార్థ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ఎంత మంది హమాలీలు ఉన్నారని అడగగా 35 మంది ఉన్నారని తెలిపారు. అన్ లోడింగ్, వెహికల్ రోటేషన్ పెంచాలని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ పెండింగ్ ఉన్న కొనుగోలు కేంద్రాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, మిల్లులలో స్థలం లేకుంటే ఇంటర్మీడియట్ గోడౌన్ల కు తరలించాలని,ధాన్యం తరలింపు తో పాటు,మరిన్ని వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ శాఖ డిప్యూటీ కమిషనర్ వాణిని ఆదేశించారు. కమీషనర్ వెంట పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ రోహిత్ సింగ్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ జీఎం నాగేశ్వర రావు, ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ వాణి, పౌరసరఫరాల శాఖ వెంకటేశం,డి ఎం.రాంపతి నాయక్, డిసీఓ పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఎడి ఛాయాదేవి, చిట్యాల తహసిల్దార్ విజయ్ కుమార్, ఆర్ ఐ జానీ షరీఫ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కాటం వెంకటేశం, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలును సజావుగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ జిల్లాప్రతినిధి,మే05(ప్రజాదర్బార్) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంబించాలని ,రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు , గొనె సంచులు అందుబాటులో ఉంచాలని ,ఇతరమౌళిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు .ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచి చూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు కొనుగోలు చేసిన ధాన్యానికి జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వెంకటాచారి,డి ఆర్ డి ఎ శ్రీనివాస్, డి ఎస్ ఓ సుదర్శన్, డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ,వ్యవసాయ అధికారి రాజా రత్నం, మార్కెటింగ్ ఎం డి రియాజ్,మార్ఫెడ్ రేఖ, డి సి ఓ నాగార్జున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను పురోగతిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్



నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి మే 5 (ప్రజా దర్బార్)నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూర్ మండలంలోని గుంతకోడూరు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న ఫీడర్ ఛానల్ పుడికల తీసే పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు, పనుల స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనులకు వచ్చే ప్రజలు ఉదయం 6 గంటలకే పనిస్థలానికి చేదుకోవాలని, కొంతమంది కూలీలు గుట్కా, తంబాకు వంటి హాని కలిగించే పదార్థాలను తీసుకుంటున్న అంశాన్ని గుర్తించిన కలెక్టర్ , వాటి వల్ల జరిగే అనార్థాలను కూలీలకు వివరించారు. అలాంటి హానికరమైన వాటి దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పని ప్రదేశంలో జరుగుతున్న తవ్వకాలు, మట్టిపనులు, కాలువ విస్తరణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, సాంకేతిక ప్రమాణాలు, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. పనులు సమయానికి పూర్తి చేయడంలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలెక్టర్ చర్చిస్తూ, వారికి కేటాయిస్తున్న పని దినాలు సరిపోతున్నాయా, వేతనాలు సమయానికి అందుతున్నాయా, పనిస్థలంలో తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సదుపాయాలు ఉన్నాయా అనే అంశాలను కూడా కలెక్టర్ తెలుసుకున్నారు. కూలీల వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా స్థిరమైన ఆదాయం లభించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు అందువల్ల ప్రతి కూలీకి న్యాయమైన వేతనం, తగిన పని దినాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఫీడర్ ఛానల్ పనులు పూర్తయ్యాక గ్రామంలో చేపట్టబోయే పనులపై ప్రణాళికలు పొందించుకొని కూలీలకు అనువుగా పనులు కేటాయించాలని, పనుల నమోదులు, హాజరు వివరాలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేస్తే గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట పీడీ డిఆర్డీవో చిన్న ఓబులేసు మండల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు .

# అగ్నిప్రమాద బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది:

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా..





**ప్రజాదర్బార్ బోథ్ ,మే 5:** అగ్ని ప్రమాదం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా భరోసా ఇచ్చారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో పర్యటించి, అగ్నిప్రమాదంలో దగ్ధమైన జొన్న, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదం జరిగిన తీరును, పంట నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన తెలుసుకుని సానుభూతి వ్యక్తం చేశారు. పంట నష్టంపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, బాధిత రైతుల వివరాలతో నివేదిక సమర్పించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నివేదిక ఆధారంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విపత్తు సమయంలో రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, ఆర్డీఓ జగదీశ్వర్ రావ్, తహసీల్దార్ సుభాష్ చందర్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి జన్మదిన వేడుకలు



**చిట్యాల మే 05 (ప్రజాదర్బార్)**చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి జన్మదిన వేడుకలను లక్ష్మీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఉరుమడ్ల సర్పంచ్ లు సాగర్ల భానుశ్రీ భిక్షం, మహిపాల్ రెడ్డి, మిర్యాల వెంకటేశం,అందె అండాలు రాములు, మేడి శ్రీలత శ్రీను,ఆవుల సునీత యాదయ్య, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# దాడి కేసులో నలుగురు అరెస్ట్ మరో ముగ్గురు పరారీ



**జగిత్యాల ప్రతినిధి మే 05 (ప్రజా దర్బార్)** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గత నెల ఏప్రిల్ 24వ తేదీన రాత్రి, అడ్వకేట్ గంగుల సత్యార్థ ప్రకాష్ మీద గుర్తుతెలియని దుండగులు దాడి చేశారని ఇచ్చిన దర్యాప్తు మీద కేసు నమోదు చేసి దర్యాప్తుల్లో భాగంగా మంగళవారం రోజున అట్టి దాడికి సంబంధించిన నలుగురు వ్యక్తులు బైరిలత హరి కొప్పుల శేఖర్ మాగాని మహేందర్ కుంచపు వెంకటేష్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్టు సి ఐ లక్ష్మీనారాయణ తెలిపారు

# మిర్యాలగూడ కు సబ్ కలెక్టర్ హోదా తొలగింపు



**మిర్యాలగూడ మే 5 ప్రజా దర్బార్:** -పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం మిర్యాలగూడ డివిజన్‌కు సబ్ కలెక్టర్ హోదాను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఇక్కడ ఆర్డీవో హోదాను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ఆర్డీవోగా ఎస్.రమణ రెడ్డిని నియమించింది. గతంలో ఇక్కడ పనిచేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంచార్జ్ సబ్ కలెక్టర్ గా వెంకటేశ్వర్లు నియమించిన విషయం తెలిసిందే. తాజాగా సబ్ కలెక్టర్ హోదా ను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది.

# రైతులు ఉద్యానవన పంటలు సాగు చేయాలి : జిల్లా కలెక్టర్




వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే 5(ప్రజాదర్బార్) ఉద్యానవన పంటల సాగుతో అధిక లాభాలు సాధించే దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల పాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ విస్తీర్ణం మరియు పథకాలపై ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... రైతులు ఆర్థికంగా బలపడే విధంగా ఉద్యాన పంటలు సాగు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో లక్ష్యాలకు అనుగుణంగా ఆయిల్ ఫామ్ సాగుకు అధికారులు కృషి చేస్తున్నారని, రైతులు కూడా ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా అశ్వరావుపేట్ ప్రాంత పర్యటనకు రైతులను తీసుకెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుతో పాటు పండ్లు, పూలు, కూరగాయల పంటల సాగుకు రైతులను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు అధికారుల సహకారం తీసుకొని అధిక ఆదాయాన్ని ఆర్జించే విధంగా పంటల సాగు చేయాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామని అదేవిధంగా . జూన్ నెలలో జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగా పంటల సాగు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు నానో యూరియా, డీఏపీ వాడకంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటాచారి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, ఉద్యానవన, పట్టు పరిశ్రమల జిల్లా అధికారి సత్తార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు చాపల శ్రీనివాస్, మహేందర్ రెడ్డిలతో పాటు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్



నిర్మల్,మే 5(ప్రజాదర్బార్, ప్రతినిధి) సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలని అన్నారు. సిఎంఆర్ కు సంబంధించిన వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీలో వెనుకబడిన మిల్లర్లు, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అన్ని మిల్లులలో, మిల్లులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రికార్డుల నిర్వహణకు సంబంధించి అధికారులు, మిల్లర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. సీఎంఆర్ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యపు సంచులు ఉంచడానికి తగిన గోదాములు ఇతరత్రా ప్రదేశాలు అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా ధాన్యపు సంచులను తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ధాన్యపు సంచులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెమోల పంపిణీ



చిట్యాల మే 05 (ప్రజాదర్బార్) చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు మెమోలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లల్ని బడికి పంపాలని ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యా బోధనలు గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, పాఠశాల హెచ్ఎం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి మెమోలు అందజేయడం జరిగింది. సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నతమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. 100శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఉపాధ్యాయుల అభినం దిస్తూ ప్రభుత్వ విద్యా బోధనపై విద్యార్థుల తల్లిదండ్రులు మరింత నమ్మకాన్ని పెంచిందని విద్యార్థులు విద్యావంతులు ఎదగాలని ఆకాంక్షించారు.

## సింగిల్ విండో చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అయిజ, మే 05( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ మండల సింగిల్ విండో చైర్మన్‌గా ఆరు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పోతుల మధుసూదన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చిరు సత్కారంతో గౌరవించి, శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి, కౌన్సిలర్లు ఎస్. మద్దిలేటి, మైనర్ బాబు, మహబూబ్ పాషా, చిన్నికృష్ణ, మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన పోతుల మధుసూదన్ రెడ్డిని సన్మానించారు,

## ఈవీఎం గోడౌన్ ను సమగ్రంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 5 (ప్రజా దర్బార్)మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఈవీఎం గోడౌన్‌ను సమగ్రంగా పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను అధికారికంగా తెరిచి, అందులో భద్రపరిచిన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు తదితర ఎన్నికల సామాగ్రిని గదుల వారీగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి రవాణా, నిల్వ, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీసీటీవీ పర్యవేక్షణను పెంచడంతో పాటు పరికరాల మెయింటెనెన్స్‌ను సకాలంలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రౌండ్-ది-క్లాక్ భద్రత, సిబ్బంది నియామకం, పర్యవేక్షణ వ్యవస్థలను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు స్పష్టం చేసినారు.

## సరలో సహకార సంఘం బాధ్యతలు స్వీకరణ

కీసర,మే 5 ప్రజా దర్బార్:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ఫ్యాక్స్) గత పాలకవర్గానికే బాధ్యతలు అప్పగించాలని హైకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో మంగళవారం కీసరలోని (ఫ్యాక్స్) కార్యాలయంలో మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కీసర సహకార సంఘం చైర్మన్‌గా రామిడి ప్రభాకర్ రెడ్డి తిరిగి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు డైరెక్టర్లు కూడా తమ తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, డైరెక్టర్లు మాలోత్ ధర్మ, ఎం మల్లేష్, కందాడి పోచిరెడ్డి, కె. చిన్న అంజిరెడ్డి, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, ఎం. భూపాల్ రెడ్డి, సీఈఓ మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# వంటనూనెల్లో దాగిన నిజాలు అపోహలా? ప్రమాదమా?

## ప్రజలు తెలుసుకోవాల్సిన శాస్త్రీయ సత్యాలు

### --ఆరోగ్యం కోసం అవగాహన అవసరం... భయాందోళన కాదు, నిజమైన సమాచారం ముఖ్యం



జగిత్యాల, మే 05,(ప్రజాధర్బార్)వంటనూనెలపై ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతున్న అనేక సందేశాలు ప్రజల్లో ఆందోళనను కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సన్‌ఫ్లవర్ ఆయిల్, పామ్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్ వంటి నూనెల గురించి తీవ్ర హెచ్చరికలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ సమాచారం అంతా నిజమా? లేక అపోహల మిశ్రమమా? ప్రజలు ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా నిజానిజాలను తెలుసుకోవడం అత్యంత అవసరం. మొదటగా సన్‌ఫ్లవర్ ఆయిల్ గురించి చెప్పాలంటే, ఇది భారతదేశంలో 1970ల తర్వాత విస్తరించిన పంట. 40 సంవత్సరాల క్రితం విస్తృతంగా ఉపయోగంలో లేకపోవడం నిజమే. కానీ దాని అర్థం అది హానికరం అని కాదు. శాస్త్రీయంగా పరిశీలించినప్పుడు, సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో పాలీ అన్‌సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ అధికంగా ఉండి, సరైన పరిమాణంలో వాడితే గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ప్యారాఫిన్ ఆయిల్ కలుపుతారు అనే వాదనకు ఇప్పటివరకు ఎటువంటి శాస్త్రీయ లేదా ప్రభుత్వ ధృవీకరణ లేదు. భారతదేశంలో ఆహార నాణ్యతను పర్యవేక్షించే సంస్థలు కఠిన ప్రమాణాలను అమలు చేస్తున్నాయి. అటువంటి ప్రమాదకర కల్తీలు జరగడం సాధారణంగా అనుమానాస్పదం. పామ్ ఆయిల్ విషయానికి వస్తే, ఇది ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగించే వంటనూనెలలో ఒకటి. ఇందులో సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉండడం వల్ల అధికంగా వాడితే గుండె సంబంధిత సమస్యలు రావచ్చు. కానీ పూర్తిగా నిషేధించబడిన నూనె కాదు. ప్రపంచంలో ఎక్కడా వాడరు, భారతదేశంలో మాత్రమే వాడుతున్నారు అనే ప్రచారం పూర్తిగా తప్పు. మలేషియా, ఇండోనేషియా వంటి దేశాలు పామ్ ఆయిల్ ఉత్పత్తిలో ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నాయి. సోయాబీన్ ఆయిల్, సోయా పదార్థాల గురించి వచ్చిన ప్రచారం కూడా పూర్తిగా శాస్త్రీయ ఆధారాలు లేనిదే. సోయాబీన్ ప్రపంచవ్యాప్తంగా ప్రోటీన్ మూలంగా గుర్తించబడింది. మనుషులు అరిగించలేరు అనే వాదనకు ఎటువంటి ఆధారాలు లేవు. సరైన విధంగా ప్రాసెస్ చేసిన సోయా పదార్థాలు సురక్షితంగా పరిగణించబడుతున్నాయి. రిఫైండ్ ఆయిల్స్ విషయంలో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, శుద్ధి ప్రక్రియలో కొన్ని రసాయన పద్ధతులు ఉపయోగిస్తారు. కానీ అవి నియంత్రిత ప్రమాణాల్లో ఉంటాయి. రిఫైండ్ ఆయిల్ అంటే నూనె కాదు, నీళ్ళు అనే వ్యాఖ్య శాస్త్రీయంగా సరైంది కాదు. అయితే, ఎక్కువగా ప్రాసెస్ చేసిన నూనెలలో సహజ పోషకాలు తగ్గిపోవచ్చు అనే విషయం నిజమే. అందుకే కొందరు కోల్డ్ ప్రెస్డ్ లేదా గానుగ నూనెలు వాడటానికి మొగ్గు చూపుతున్నారు. ప్లాస్టిక్ కంటైనర్ల విషయానికి వస్తే, బి పి ఏ (బిసఫెనోల్ ఏ ) థలేట్స్ వంటి రసాయనాలు కొన్ని ప్లాస్టిక్‌లలో ఉండొచ్చు. ఎక్కువ ఉష్ణోగ్రతలలో లేదా దీర్ఘకాల నిల్వలో ఇవి నూనెలలో కలిసే అవకా శాలు ఉంటాయి. అందువల్ల స్టీల్ లేదా గాజు పాత్రలు ఉపయోగించడం ఆరోగ్యపరంగా మంచిదే. అయితే ఒక ముఖ్యమైన విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి ఏ ఒక్క నూనె కూడా పూర్తిగా మంచిది లేదా పూర్తిగా చెడ్డది కాదు. పరిమితి, సమతుల్యత, జీవనశైలి ఇవే ఆరోగ్యానికి కీలకం. అధికంగా వేయించిన ఆహారం, వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి ఇవే గుండెజబ్బులు, మధుమేహం వంటి వ్యాధులకు ప్రధాన కారణాలు. మన పూర్వీకులు వాడిన నువ్వుల నూనె, వేరుశెనగ నూనె, ఆవాల నూనె వంటి సంప్రదాయ నూనెలు కూడా ఆరోగ్యకరమైన ఎంపికలే. అయితే ఇవి కూడా పరిమితంగా, సమతుల్యంగా వాడాలి. గానుగ నూనెలకు సహజ వాసన, రుచి ఉంటాయి కానీ అవి కూడా సరైన నిల్వ, శుభ్రత అవసరం. చివరగా, ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మకూడదు. ఆరోగ్యానికి సంబంధించిన విషయాల్లో వైద్యులు, పోషకాహార నిపుణులు లేదా ప్రభుత్వ ఆరోగ్య సంస్థల సూచనలను మాత్రమే అనుసరించాలి. భయంతో కాకుండా అవగాహనతో నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆరోగ్యం కోసం సరైన ఆహారం, నియమిత వ్యాయామం, మానసిక ప్రశాంతత ఇవే నిజమైన రక్షణ కవచాలు. నూనె ఎంపికలో జాగ్రత్త అవసరం కానీ అపోహలకు లోనవ్వడం కాదు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నివారిద్దాం...

### ...మన్మద్ గ్రామంలో యువకుల ముందడుగు

### ...గ్రామ పంచాయతీకి 800 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేత



లోకేశ్వరం మే 05 (ప్రజా దర్బార్) ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు ఆ గ్రామ యువకులు ముందడుగు వేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను గుర్తించిన మండలంలోని మన్మద్ గ్రామ యువకులు, గ్రామస్తులతో కలిసి ప్లాస్టిక్ వాడకం నివారణకు చర్యలు చేపట్టారు. ఇందులో బాగంగా కొందరు యువకులు గ్రామంలో విరాళాలు సేకరించి అట్టి డబ్బులతో 800 స్టీల్ ప్లేట్లు మరియు స్టీల్ గ్లాసులను కొనుగోలు చేసి మంగళవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బాయమోళ్ల లలితా భోజన్నకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమి మరియు వాతావరణం కాలుష్యం చెంది మానవాళితోపాటు మూగజీవాలు సైతం ప్రాణాలు కోల్పోయే ఆస్కారం ఉందని తెలియజేశారు. అందుకే ఇప్పటినుండి గ్రామంలో జరిగే శుభకార్యాలకు ప్లాస్టిక్ ప్లేట్లు మరియు ప్లాస్టిక్ గ్లాసులు వాడకుండా స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులు వాడే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా యువకులు గ్రామ సర్పంచ్ను కోరారు. అనంతరం సర్పంచ్ బాయమోల్ల లలిత మాట్లాడుతూ.. గ్రామంలో ప్లాస్టిక్ వాడక నివారణ కోసం ముందడుగు వేసి విరాళాలు సేకరించి మరీ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న యువకులను అభినందించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను గ్రామస్తులకు వివరిస్తూ వాటి వాడకాన్ని నివారించేందుకు తన వంతుగా తగు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజలింగం, క్యాషియర్ రమేష్ రెడ్డి, రాజారామ్(టీచర్), మహేందర్ రెడ్డి, చిన్న భోజారెడ్డి, అనిల్, చరణ్ రెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి

# మొక్కజొన్న రైతుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్



మహబూబాబాద్ టౌన్ మే 05 (ప్రజాదర్బార్): రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి రైతులకు ఖాళీ సంచులు ఏర్పాటు చేయించి.. కాంటాలు పెట్టి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం మొక్కజొన్న రైతులతో కలిసి మార్కెట్ ముందు భారీ ధర్నా రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్నలు కొనుగోలు చేయకుండా అనేకాంక్షలు పెట్టి ఖాళీ సంచులు ఇవ్వకుండా తేమశాతం ఎక్కువ ఉందని నింపిన బస్తాలను కాంటాలు పెట్టకుండా కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. అకాల వర్షాలు పడ్డ కారణంగా మొక్కజొన్నలు తడిసి మోకాళ్ళ లోతులో నీళ్లలో నాని మొక్కలు ఇతర ధాన్యాలు తడిసి రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని అయినా కనికరించకుండా కాంటాలు పెట్టకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు.

రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల రాస్తారోకో దగ్గరికి మార్కెట్ కార్యదర్శి మరియు రూరల్ సిఐ టౌన్ ఎస్ఐ పిఎసిఎస్ మార్క్ పేడ్ అధికారి వచ్చి మీ సమస్యలను పరిష్కరిస్తూ ఖాళీ సంచులు కూడా ఏర్పాటు చేస్తామని నింపిన బస్తాలను కాంటా పెట్టి రైతులను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, మండల నాయకులు చేపూరి గణేష్, మొక్కజొన్న రైతులు గూగులోత్ వీరన్న, భూక్య బాల్య, బోడ మంజీ, వెంకన్న, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. అ

## శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 5 (ప్రజా దర్బార్): శంకర్ గౌడ్ కుటుంబానికి గద్వాల ఆర్టీసీ డిపో జేఏసీ నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందిం చిన ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ముందుగా శంకర్ గౌడ్ కు డిపో వద్ద నివాళు లర్పించడం జరిగింది. శంకర్ గౌడ్ స్వగ్రామమైన ముత్తె జిపేట గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసాని ఇవ్వడానికి మహబూబ్నగర్ రీజియన్ గద్వా ల డిపో నుండి జేఏసీ నాయకులు పరమేశ్వర య్య, శ్రీధర్ రావు, భాస్కర్, గిరిరాజు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో నర్సంపేట జేఏసీ నాయకులు లాడే శ్రీకాం త్, కొలిశెట్టి రంగయ్య కూడా పాల్గొన్నారు. అదేవి ధంగాగద్వాల ఎమ్మెల్యే బండ్ల.కృష్ణమోహన రెడ్డి కీర్తిశే షులు కోల శంకర్ గౌడ్ కుటుంబానికి లక్ష రూపాయలు చెక్కు ఇచ్చినారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే బండ్లకృ ష్ణమోహన రెడ్డి కి కుటుంబ సభ్యులు రుణపడి ఉంటా మని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.. ఆర్టీసీ అమ రవీరుడు కీర్తిశేషులు శంకరన్నకు జోహార్లు తెలిపారు.

## నేతన్న ఆరోగ్య భద్రతకై మెగా వైద్య శిబిరం

రామన్నపేట మే 05 (ప్రజాదర్బార్)చేనేత కార్మికుల ఆరోగ్య భద్రత కోసం రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ గరిక సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. చేనేత కార్మికుల ఆరోగ్య భద్రత కోసం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్ల వెంకటేశం,పట్టణ శాఖ అధ్యక్షులు యాదగిరి, వైద్యాధికారులు డా. అశ్విన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సుమన్ కళ్యాణ్, హెచ్ఈఓ గోపాల్, సూపర్వైజర్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా పౌష్టికాహారం పంపిణీ

ములుగు జిల్లా ప్రతినిధి,మే 05(ప్రజాదర్బార్): ములుగు లోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ – బిక్షపతి చేతుల మీదుగా అంగన్వాడీ లబ్ధిదారులకు పౌష్టిక ఆహారాన్ని అంద చేశారు. జిల్లా కేంద్రంలో ములుగు బ్యాంకు కాలనీ అంగన్వాడీ సెంటర్ లోని లబ్ధిదారులకు పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ హాజరై మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న సేవలు, అంగన్వాడి సెంటర్ లలోని టీచర్లు నిర్వహిస్తున్న విధులు ఎంతో బాగున్నాయని ఆమె కొనియాడారు. అంగన్వాడి కేంద్రంలోని మౌలిక సదుపాయాల పరిస్థితిని కౌన్సిలర్ల తోపాటు మున్సిపల్ చైర్మన్ స్వయంగా పరిశీలించారు.

**NEULAND LABORATORIES LIMITED**

Reg. Add. 11th Floor (5th Level), Phoenix IVY Building, Plot No. 573A-III, Road No. 82, Jubilee, Hills, Hyderabad, Hyderabad, Telangana, India, 500033

**PUBLIC NOTICE**

Notice is hereby given that the following share certificates issued by **NEULAND LABORATORIES LIMITED** ("the Company") in the name of the registered shareholder Mrs. Gunvanitben Dilipbhai Shah(deceased) have been reported lost/misplaced and the legal heir(s)/claimant(s) have applied to the Company for issuance of duplicate share certificate(s).

Any person(s) who has/have any claim(s) in respect of the said share certificates should lodge such claim(s) with the Company's Registrar and Transfer Agents, KFin Technologies Limited (Formerly known as KFin Technologies Private Limited at Selenium Tower B, Plot No 31 & 32, Gachibowli, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad 500032, within 15 days from the date of this notice, after which no claim will be entertained and the Company will proceed to issue duplicate share certificates without any further intimation:

| Sr. No. | Name of the Shareholder/s | Folio No. | Certificate Nos. | Distinctive Numbers | No. of Shares |
|---|---|---|---|---|---|
| 1. | GUNVANTIBEN DILIPBHAI SHAH (deceased) | 0010667 | 5234 | 523301 to 523400 | 100 |
| 2. | GUNVANTIBEN DILIPBHAI SHAH (deceased) | 0010667 | 5235 | 523401 to 523500 | 100 |

Name of the Legal heir(s)/ claimant(s)

1.Bhavesh Dilipbhai Shah, 2.Paresh Dilipbhai Shah

# సెన్సెస్-2027 శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి



నిజామాబాద్ మే 05: ప్రజాదర్బార్ ప్రతినిధి: నగరంలోని గూపన్పల్లి లో సెన్సెస్ -2027 మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి సందర్శించారు. అక్కడి శిక్షణలో కల్పిస్తున్న వసతుల పట్ల జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గోపిడి రవీందర్ రెడ్డి, మండల రూరల్ అధ్యక్షులు వరప్రసాద్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హరిచరణ్ సార్ , మండల అసోసియేట్ అధ్యక్షులు గంగా కిషన్ , ఏ ఎస్ ఓ దీపిక, మాస్టర్ ట్రైనర్స్ శ్రీనివాస్ గౌడ్, విజయరామ్ మరియు ట్రైనీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



కోదాడ,మే05(ప్రజాదర్బార్):కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి కూలీలందరికీ సకాలంలో వేతనాలు అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఫీల్డ్ ఆఫీసర్ బిక్షం, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పోతారంలో అంబలి కేంద్రం ప్రారంభించిన సర్పంచ్

దుబ్బాక, మే 05 (ప్రజా దర్బార్)సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామంలో "అంబలి కేంద్రాన్ని" గ్రామ సర్పంచ్ సల్కం రేణుక మల్లేష్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరోనా లాక్ డౌన్ నుంచి నేటి వరకు పోతారం గ్రామంలో ప్రతి సంవత్సరం తన సొంత ఖర్చులతో అంబలి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోతారం గ్రామం తో పాటు చుట్టుపక్కలైన గంభీర్ పూర్, శివాజీ నగర్ , ఆరేపల్లి, పెద్ద చీకోడు, రాజన్న సిరిసిల్ల జిల్లా ముచ్చర్ల గ్రామాలకు చెందిన ప్రజలకు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఎండాకాలంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు , ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి సంవత్సరం తాను ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని, తనను ఆశీర్వదించి ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నుకున్నందుకు పోతారం గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడిల జనార్ధన్ రెడ్డి, నాయకులు కొత్త అంజిరెడ్డి, రాజిరెడ్డి, సుద్దాల రాజు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివన్నగూడలో కాంగ్రెస్‌లో కలహాలు...
# సర్పంచ్‌పై కార్యకర్తల ఆగ్రహం

**- సర్పంచ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల మండిపాటు... ఎమ్మెల్యేను కలవాలని నిర్ణయం- బీఆర్ఎస్‌తో సర్పంచ్ సాన్నిహిత్యం? కాంగ్రెస్ నేతల తీవ్ర విమర్శలు- శివన్నగూడలో రాజకీయ వేడి... కాంగ్రెస్ వెర్సస్ సర్పంచ్**

మర్రిగూడ మే 05 ప్రజాదర్బార్ శివన్నగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలు ముదిరాయి. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్యాల రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ సర్పంచ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి.సర్పంచ్ బీఆర్ఎస్ కార్యకర్తలతో సాన్నిహిత్యం కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ప్రత్యర్థి పార్టీలతో కలిసి పనిచేస్తున్నారని మండిపడ్డారు.గ్రామ అభివృద్ధి కంటే వ్యక్తిగత, రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.సర్పంచ్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కార్యకర్తలు, మాజీ నాయకులు కలిసి తదుపరి చర్యలపై చర్చించారు. ఈ విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియజేసేందుకు ఆయనను కలిసే ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం.గ్రామ రాజకీయ పరిస్థితులపై పార్టీ స్థాయిలో స్పష్టత తీసుకురావాలని వారు భావిస్తున్నారు.ఇదిలా ఉండగా, ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేకు లక్షల డబ్బులు ఖర్చుచేసానని ఇప్పటివరకు తిరిగి ఇవ్వలేదని, తాను ఎన్నోసార్లు ఎమ్మెల్యే కి డబ్బులు ఇచ్చానని గ్రామంలో సర్పంచ్ ప్రచారం చేసుకుంటూ ఎమ్మెల్యే ని బద్నామ్ చేస్తున్నాడని కార్యకర్తలు ఆరోపించారు.ఈ విషయంపై స్పష్టత కోసం ఎమ్మెల్యే గారినే నేరుగా అడుగుతామని కార్యకర్తలు తెలిపారు. తమ నాయకుడిపై సర్పంచ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని,ఎమ్మెల్యే ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసారు గెలిచినప్పటి నుంచి గ్రామంలో కొన్ని చోట్ల సీసీ రోడ్లు వేయించినప్పటికీ, ఆ రోడ్ల పనుల పేరుతో ప్రాజెక్ట్ నుంచి టిప్పర్ల కొద్దీ అక్రమంగా ఇసుక కంకర తరలించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి."రూపాయి కూడా అవినీతి చేయను" అని చెప్పిన సర్పంచ్ ఇలా వ్యవహరించడం పట్ల గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.చెరువు వెనుక ముత్యాలమ్మ గుడిని సొంత నిధులతో నిర్మిస్తున్నట్టు సర్పంచ్ ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, ఆ నిర్మాణానికి ప్రాజెక్ట్ నుంచి అక్రమంగా ఇసుక, కంకర వాడుతున్నాడని ఆయన సొంత కార్యకర్తలే ఆరోపిస్తున్నట్లు సమాచారం.ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ప్రయత్నంలో భాగంగా ఇలా చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై నిజానిజాలు బయటపడాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో మరణించిన వారికి ?10,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు చెప్పుకుంటున్న సర్పంచ్, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో గ్రామం పేరుతో భారీగా లబ్ధి పొందారు అని ఆరోపణలు చేసారు ఇక స్థానిక ఎన్నికల సమయంలో గ్రామంలో హాస్పిటల్ నిర్మిస్తానని, ఎమ్మెల్యేతో మాట్లాడి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ ప్రస్తుతం ఆ అంశాన్ని పూర్తిగా విస్మరించినట్లు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.హాస్పిటల్ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.మరోవైపు, హాస్పిటల్‌ను మండలంలోని ఇతర గ్రామానికి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై సర్పంచ్ స్పందించకపోవడం గ్రామ ప్రయోజనాల పట్ల నిర్లక్ష్యంగా భావిస్తున్నారని




కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు.గ్రామంలో అత్యవసర వైద్య సదుపాయాల కొరత ఉన్న నేపథ్యంలో, హాస్పిటల్ నిర్మాణం అత్యవసరమని ప్రజలు భావిస్తున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం గ్రామంలోనే హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌పై డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వజ్రమ్మ సాగర్, మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి మమత గోపాల్, ఊరే రమేష్, వంగల రవీందర్ రెడ్డి, జగత్ రెడ్డి, ఇరుగడిండ్ల సత్తయ్య, బోయిని యాదయ్య, ఎడ్ల యాదయ్య, ముంత యాదయ్య, గుండ్లపల్లి దశరథ, భాస్కర్, గోపిశెట్టి వెంకటేష్, చిలుకూరి యాదయ్య, శ్రీకాంత్, సాంబశివతో పాటు సుమారు 80 మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్.. జిల్.. జిగాజిగా..!- క్యా "మతాలబ్"...హై..?

**- ఈ.. జీ ..నగరానికి ఏమైంది..?- ఏ జిల్లా.. ఏ జిల్లా..మంత్రం.?- కాసుల కక్కుర్తి లో.. బదిలీల బాగోతం.!- ప్రాణాలు కాపాడే చేతులు..పాపపు సొమ్ముకు ఆశపడ్డాయా?- రంగారెడ్డి వైద్య ఆరోగ్యశాఖలో..నిబంధనలన్నీ హాం.. ఫట్!- సీనియార్టీ రూల్ పక్కన పెట్టి...మార్కెట్‌లో పోస్టుల పాటలా!- రంగారెడ్డిలో డీఎంహెచ్ఓ పోస్టు బదిలీలో మతలబు ఏంటి..?- అమ్ముడుపోయిన నిబంధనల తీరు ఏందీ!.- సీనియర్లకు మొండిచేయి చూపి..మళ్ళీ బదిలీల 'మ్యూజికల్ చైర్'- ఏప్రిల్ 29న హుటాహుటిన..ఏంటి కథ?**






కొత్తూరు, మే 05 (ప్రజా దర్బార్):ఈ నగరానికి ఏమైంది.. ప్రాణం పోసే చేతులే దండిగా దండుకుని.. జిల్ జిల్ "జిగాజిగా" మంత్ర దండంతో వైద్య ఆరోగ్యశాఖలో నిబంధనలను హాం..ఫట్ చీలేసాడు... ఎందుకు అంటే "దండి గా దబ్" కోసమే అంటా.. ఈ గుస.. గుసలు ఈ జిల్లా నగరానికి ఏమైంది.. అనే ప్రశ్నలు వస్తున్నాయి..

-ఆంతర్యం ఏమిటో..

ఏప్రిల్ 29న హుటాహుటిన ఉత్తర్వులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో కదా..మే నెల రాకముందే అక్రమ బదిలీలు...బ్లాక్ చేసిన స్థానాలకు పోస్టులా.. రూల్స్ అడ్డంకి వస్తే,రూల్స్ మార్చే నైజంచేశారు పని మంతులు ..రంగారెడ్డి జిల్లాకు ఏమైంది..వైద్యశాఖ అక్రమాలతో కుమిలిపోతోందా.. అదే రైట్ అనే ఆరోపణలు వస్తున్నాయి.

-బదిలీల ప్రక్రియ ప్రారంభం కాకముందే నిబంధనలకు విరుద్ధంగా!

వైద్యారోగ్యశాఖలో డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్(డీఎంహెచ్‌వో) పోస్టుల బదిలీల్లో అక్రమాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొంతమంది కాసులకు కక్కుర్తి పడి ఉద్దేశపూర్వకంగా డిమాండ్ ఉన్న స్థానాలను బ్లాక్ చేసి దందాకు తెరలేపినట్టు బాగోతం గుప్పుమని వినిపిస్తుంది.బదిలీల ప్రక్రియ ప్రారంభం కాకముందే నిబంధనలకు విరుద్ధంగా రంగారెడ్డి జిల్లా పోస్టును తాము కోరుకున్న వారికి కట్టబెట్టడం చర్చనీయాంశమైంది.ఈ నెల మే ఒకటి నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా గత నెల 29న హుటాహుటిన ఓ జిల్లాకు చెందిన డీఎంహెచ్‌వోను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడటం అనుమానాలకు బలం తావుస్తుంది.ఖాళీలను వెబ్‌సైట్‌లో చూపకుండా, సీనియార్టీ రూల్‌ను పక్కనపెట్టి కొన్ని స్థానాలను మార్కెట్‌లో అమ్మకానికి పెట్టారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

-నిరుడు నవంబర్‌లో ఓ జిల్లాకు..?

ఒకేచోట మూడేండ్లు సర్వీస్ పూర్తిచేసిన వారిని బదిలీకి అర్హులుగా పరిగణిస్తారు. నిరుడు నవంబర్‌లో ఓ జిల్లాకు డీఎంహెచ్‌వోగా బదిలీ అయిన అధికారిని కనీసం ఏడాది కూడా కాకముందే కీలక జిల్లాకు బదిలీ చేయడం గమనార్హం. ఈ బదిలీ ప్రక్రియలో దండిగా కాసులు చేతులు మారినట్టు ఆరోపణలున్నాయి. రాష్ట్ర రాజధాని చుట్టు పక్కల జిల్లాలతోపాటు డిమాండ్ ఉన్న స్థానాలను సైతం ఇలాగే బ్లాక్ చేసి డబ్బులు దండుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డిమాండ్ ఉన్న డీఎంహెచ్‌వో స్థానాన్ని బట్టి పదుల (లా)కారాలలో వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి.

-సాబ్ కా...మ్యాజికల్..మతాలబు! ఈ బదిలీ మొత్తం వ్యవహారాన్ని ఓ కీలక విభాగాధిపతి చక్కదిద్దుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు పెద్ద ఎత్తున పైరవీలు జరుగుతున్నట్టు సమాచారం.. మరో వైపు లాంగ్ స్టాండింగ్ అధికారులను కదల్చకపోవడం సైతం చర్చనీయాంశమైంది. రాజధాని శివారుతోపాటు ఆయా జిల్లాల్లో లాంగ్ స్టాండింగ్ డీఎంహెచ్‌వోలు ఆదాయ వనరుల దారులన్నీ తెలుసుకుని పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నట్టు ఆరోపణలు ఉన్నావారిని కదల్చకపోవడం వెనుక మతలబు ఏమిటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీంతో రంగారెడ్డి జిల్లా కు,,ఈ నగరానికి ఏమైంది ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి.

## పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు
## -బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి

మంగపేట, మే 05 ( ప్రజాదర్బార్): పార్టీలకు కార్యకర్తలే పట్టుకొమ్మలని క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసేది నాయకులు, కార్యకర్తలేనని ములుగు జడ్పి మాజీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మంగపేట మండలంలోని నరసింహసాగర్ లో బీ ఆర్ఎస్ నరసింహసాగర్ గ్రామ మాజీ అధ్యక్షుడు ఊడుగుల శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కాలువతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు నాగజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామాలలో కార్యకర్తలు నాయకులు పార్టీని కాపాడుకుంటారని వారికి తమ అండదండలు నిత్యం ఉంటాయని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగు ల తిరుపతి, బీ సా సాంబయ్య,



బిఆర్ఎస్వి జిల్లా నాయకులు కొమరం సిద్దు, మాజీ మండల సోషల్ మీడియా ఇన్చార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు.

దండేపల్లి, మే 5(ప్రజా దర్బార్) : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ వడాల రాములు హెచ్చరించారు. దండేపల్లి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బస్తాకి ఎఫ్ఎక్యూ ప్రకారం 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని,రైతులకు కేటాయించిన క్రమ సంఖ్య ప్రకారమే వరుసలో తూకం వెయ్యాలని నిర్వహకులకు సూచించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని, అలాగే కొన్ని సెంటర్లలో 2 నుండి 5 రూపాయలు వసూల్ చేస్తున్నారనేది అవాస్తవమని, అలా ఎవరైనా అడితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై



చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. మండలానికి కేటాయించిన ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తో మాట్లాడి తగినన్ని లారీలు త్వరగా మండలానికి పంపాలని ఆదేశించారు.

## ఆకస్మిక తనిఖీల్లో అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ ఆగ్రహం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 5 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు జవాబుదారీగా విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యం,సమయపాలన లోపం, ప్రజలకు సేవలలో ఆలస్యం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ కార్యాలయాల్లో క్రమశిక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.మంగళవారం ఉదయం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వివిధ శాఖలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఉదయం 10:38 గంటలకు జిల్లాట్రెజరీకార్యాలయాన్ని సందర్శించగా, ఆ సమయానికి కూడా సిబ్బంది పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం, కొందరు సిబ్బంది గైర్హాజరు ఉండగా, ఇప్పటికే పిటిషనర్లు, ముఖ్యంగా రిటైర్డ్ పెన్షనర్లు మరియు ఇతర పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు కార్యాలయంలో ఎదురు చూస్తుండడం జిల్లా కలెక్టర్ గమనించారు.ఈ పరిస్థితిపై ట్రెజరీ శాఖ అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందించడానికి ఉంటాయి. ప్రజలే ముందుగా వచ్చి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది? అని అధికారులను ప్రశ్నించారు. సిబ్బంది సమయానికి విధులకు హాజరు కాకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులను వివరణ కోరారు. ట్రెజరీ అధికారి సెలవులో ఉన్నారని తెలియజేయగా, సిబ్బంది పర్యవేక్షణలో ఎటువంటి లోపం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉదయం 10:30 గంటలలోపు ప్రతి అధికారి, సిబ్బంది కార్యాలయానికి హాజరు కావాలని ఆదేశిస్తూ, ఆదేశాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని. సమయానికి హాజరు కాని సిబ్బందిపై వెంటనే షోకాజ్ నోటీసులు



జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయకుండా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెన్షనర్లు మరియు ఇతర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని కలెక్టర్ ప్రశ్నిస్తూ, ఇటువంటి పరిస్థితులను తక్షణమే నివారించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వేగవంతంగా పరిష్కరించి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖలో సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, బాధ్యతారహిత వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా అన్ని శాఖలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఫెర్నాండెజ్ ఆసుపత్రిలో అంతర్జాతీయ మిడ్‌వైఫ్ దినోత్సవం




హైదరాబాద్, మే 05 (ప్రజా దర్బార్) : అంతర్జాతీయ మిడ్‌వైఫ్ దినోత్సవం సందర్భంగా ఫెర్నాండెజ్ ఆసుపత్రి మే 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు తమ ఆసుపత్రి ప్రాంగణాలు, డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రసూతి నుపుణుల(మిడ్ వైఫరీ) ప్రాముఖ్యతను, వారి పని తీరును చాటిచెప్పేలా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'దిస్ ఈజ్ హౌ వి కేర్' అనే థీమ్‌తో ఈ వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. మిడ్‌వైఫ్ వృత్తి అనేది కేవలం ప్రత్యామ్నాయం మాత్రమే కాదని, ఇది అత్యంత అవసరం అని పేర్కొన్నారు. ఫెర్నాండెజ్ ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో, మిడ్‌వైఫ్‌ల పాత్ర గురించి కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా 'మిడ్‌వైఫ్ స్టేషన్లను' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 'మిడ్‌వైఫ్-లెడ్ యూనిట్(ఎం.ఎల్.యూ)' ద్వారా ఇప్పటివరకు 2,262 మంది మహిళలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఫలితంగా ఆ యూనిట్‌లో 94 శాతం మందికి సహజ ప్రసవాలు జరిగాయన్నారు. కేవలం 6 శాతం మందికి మాత్రమే సిజేరియన్ ఆపరేషన్లు అవసరమైనట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఏపీ, తెలంగాణ, యూపీ, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల నుండి 81 మందికి పైగా మిడ్‌వైఫరీ ఎడ్యుకేటర్లకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే, తెలంగాణ రాష్ట్రానికి చెందిన 353 మంది ప్రొఫెషనల్ మిడ్‌వైఫ్‌లకు శిక్షణ పూర్తి చేసిందన్నారు.

# ఇస్మార్ట్...ఐ.. చూపులు..!

## స్మార్ట్ ఐ స్పెట్స్ తో వినూత్న ప్రయాణం కనిపిస్తుంది

### ప్రస్తుతం ప్రయోగ దశలోనే.. శాస్త్రవేత్తలు స్టైలిష్‌గా మార్చే పనిలో ?

కొత్తూరు, మే 05 (ప్రజా దర్బార్): అధునాతన చూపు కళ్ళకు కాదు.. ఆలోచనకు అద్దం,..సెన్సెస్ స్పెట్స్ ఇస్తాయి కొత్తచూపు ఇలా దాటిన దృశ్యాలెన్నో,డిజిటల్ ప్రపంచంలో సరికొత్త అడుగుల సాంకేతికతతో కదలిక మొదలైంది. స్మార్ట్ ఐ స్పెట్స్ తో వినూత్న ప్రయాణం కనిపిస్తుంది నిజం..! కేవలం కళ్ళజోడు కాదు ఇది..జ్ఞానాన్ని అందించే నేత్రం..సెన్సెస్ స్మార్ట్ ఐ తో..భావి ప్రపంచానికి తొలి అడుగుపడుతున్నాయి.ఈ రోజుల్లో అందరికి కంటి చూపు సమస్య వేధిస్తుంది..అలంటి వారు ఎప్పుడు కళ్ళ జోడు పెట్టుకొని వుంటారు.కొందరికి ఆలా పెట్టుకోవటం ఇష్టం ఉండదు ఐన పెట్టుకోవాలి..కానీ ఇప్పుడు దగ్గరి చూపు దూరపు చూపు సమస్యలతో బాధపడేవారు ఇకపై పదే పదే కళ్లజోళ్లు మార్చాల్సిన అవసరం లేదు.

– వేసవిలో..

ప్రధానంగా వేసవి కాలంలో ఎండ వేడిమిని తట్టుకునేందుకు తప్పనిసరిగా స్పెట్స్ వాడాలి. వాహనదారులు, పాదాచారులు తప్పనిసరిగా ధరించాలి. ఎండ వేడిమి వల్ల కంటిలోని రేటేనా పొరకు ప్రమాదం పొంచి ఉండడం వల్ల స్పెట్స్ తప్పనిసరిగా ఉండాలి.

–ఈ స్మార్ట్ గ్లాసెస్.

అత్యాధునిక సెన్సర్లతో తయారవుతున్న ఈ స్మార్ట్ గ్లాసెస్, మనం ఎటు చూస్తే అటు సెకన్ల వ్యవధిలో క్లియర్ విజన్‌ను అందిస్తాయి. టెక్నాలజీ సాయంతో చూపును మెరుగుపరిచే ఈ వినూత్న ఆవిష్కరణ గురించి పూర్తి వివరాలు మీకోసం..

–ఆటోఫోకస్ గ్లాసెస్ కథ వేరు.

సాధారణంగా బైఫోకల్ లేదా ప్రోగ్రెసివ్ లెన్స్‌లు వాడుతున్నప్పుడు, మనం స్పష్టంగా చూడాలంటే తలను అటు ఇటు తిప్పాల్సి వస్తుంది. కానీ ఈ కొత్త ఆటోఫోకస్ గ్లాసెస్ కథ వేరు. ఇందులో ఉండే చిన్న



సెన్సర్లు మీ కంటి పాపల కదలికలను నిరంతరం గమనిస్తూ ఉంటాయి. మీరు ఒక పుస్తకం చదువుతున్నా లేదా దూరంగా ఉన్న కొండలను చూస్తున్నా, ఆ దూరాన్ని బట్టి లెన్స్ తన ఆకారాన్ని మార్చుకుంటుంది.

–సెన్సర్లు ఒక రకమైన 'స్మార్ట్ ఐ' లాగా.

ఈ స్మార్ట్ ఫ్రేమ్‌లో అమర్చిన సెన్సర్లు ఒక రకమైన 'స్మార్ట్ ఐ' లాగా పనిచేస్తాయి. మనం దేనినైనా చూస్తున్నప్పుడు మన కళ్ల మధ్య ఉండే దూరం, కంటి కదలికల ఆధారంగా అది ఎంత దూరంలో ఉందో ఈ సెన్సర్లు లెక్కగడతాయి. ఇక వెంటనే లెన్స్‌లో ఉండే లిక్విడ్ లేదా ఎలక్ట్రానిక్ వ్యవస్థకు సిగ్నల్ పంపి, చూపును స్పష్టంగా మారుస్తాయి. దీనివల్ల కళ్లపై ఒత్తిడి తగ్గుతుంది.

–ఈ కొత్త టెక్నాలజీతో ఆ తిప్పలు తప్పుతాయి! చాలామందికి ప్రోగ్రెసివ్ గ్లాసెస్ వేసుకున్నప్పుడు కళ్లు తిరగడం లేదా మెడ నొప్పి రావడం జరుగుతుంది. ఎందుకంటే స్పష్టత కోసం తలను ఒకే యాంగిల్‌లో ఉంచాల్సి వస్తుంది. ఈ కొత్త టెక్నాలజీతో ఆ తిప్పలు తప్పుతాయి.



ఇక మీరు కళ్లు తిప్పితే చాలు, లెన్స్ పవర్ ఆటోమేటిక్‌గా సెట్ అయిపోతుంది. ఇది ముఖ్యంగా వయసు పైబడిన వారికి, డ్రైవింగ్ చేసే వారికి ఎంతో మేలు చేస్తుంది.

–ప్రస్తుతం ప్రయోగ దశలోనే.. శాస్త్రవేత్తలు స్టైలిష్‌గా మార్చే పనిలో.?

ప్రస్తుతం ఈ టెక్నాలజీ ఇంకా ప్రయోగ దశలోనే ఉంది. శాస్త్రవేత్తలు దీనిని మరింత తేలికగా, స్టైలిష్‌గా మార్చే పనిలో ఉన్నారు. బ్యాటరీ లైఫ్ పెంచడం, సాధారణ కళ్లజోళ్లలాగే తక్కువ బరువు ఉండేలా చూడటంపై దృష్టి పెట్టారు. ఇక మరో కొన్ని ఏళ్లలో ఇవి మార్కెట్లోకి వస్తే, కంటి చూపు సమస్యలకు ఇది ఒక శాశ్వత పరిష్కారంగా మారుతుందనడంలో సందేహం లేదు. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మన జీవనశైలి ఎంతో సులభం అవుతోంది. ఈ ఆటోఫోకస్ గ్లాసెస్ రాకతో చూపు మందగించడం అనేది ఒక సమస్యే కాకుండా పోవచ్చు. కంటి చూపును సహజంగా మార్చే ఈ 'స్మార్ట్' విప్లవం కోసం అందరం వేచి చూడాల్సిందే.

# ప్రజలకు యిచ్చిన మాట నిలబెట్టడమే కాంగ్రెస్ పార్టీ నైజం

### - షాద్ నగర్ ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్. -రూ,40 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం.- రూ, కోటి 30లక్షలతో హైమస్ట్ లైట్లు, పార్క్ పనులు ప్రారంభం






కొత్తూరు, మే 05 (ప్రజా దర్బార్): ప్రజలకు యిచ్చిన మాట నిలబెట్టడం, వారిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ నైజం అని ప్రజల విశ్వసాన్ని నిలబెట్టే విదంగా కొత్తూరు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ సమావేశం మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేశామని అన్నారు. గత సమావేశంలో వచ్చిన సమస్యలను దాదాపు పూర్తి చేశామన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం తన దృష్టికి తీసుకువచ్చిన పనులను పరిష్కరించడం జరిగిందని చెప్పారు. గత సంవత్సర కాలంలో రూ,40 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.కొత్తూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ తో పాటు సిసి రోడ్డు నిర్మాణం, దర్గా రోడ్డు, కుమ్మరిగూడ రోడ్డు అనేక పనులు చేశామని వివరించారు.ఇటీవలే జరిగిన బడ్జెట్ లో పొందుపరిచిన దాదాపు రూ,37కోట్ల తో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతామని పేర్కొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ లోని అనుబంధ గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్,చింతకింది చంద్రకళ గౌడ్, బ్యాగరి ప్రసన్న లతా,జండాగూడెం అనిత గౌడ్,పీర్లగూడెం మాధవి గౌడ్, వీరవోని హేమ ముదిరాజ్,మాదారం నర్సింహా గౌడ్,సోమ్లా నాయక్,టౌన్ ప్లానింగ్ అధికారి హబి బున్నిసా, ఏయి,నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అనుబంధ గ్రామాలలోని 12 వార్డులలో నగర అభివృద్ధి కింద మంజూరు అయిన రూ, 50 లక్షలతో హైమస్ట్ లైట్ల పనులను ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అదేవిధంగా కొత్తూరు పట్టణ కేంద్రం లోని 4 వ వార్డులో రూ, 80 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న పార్క్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా పార్క్ నిర్మాణం చేపట్టనున్నట్లు అయన అన్నారు.పార్క్ లో ఆహ్లాద వాతావరణంతో పచ్చని చెట్లు, విద్యుత్ దీపాలు, పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్క్ ను సుందరంగా తీర్చిదిద్దెందుకు చక్కని ప్రణాళిక రూపొందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపీపి మంచన్ పల్లి శివశంకర్ గౌడ్, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్,కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేపల్లి కుమార్ గౌడ్,నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,మాజీ సర్పంచులు జెనిగ జగన్,కా వలి కృష్ణ,ఉప సర్పంచ్ జండాగూడెం శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మాజీ ఎంపిటిసిలు బ్యాగరి యాదయ్య,చింతకింది రాజేందర్ గౌడ్,నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,జంగ నర్సింలు,పసుల బుచ్చయ్య, ఎమ్మె సత్తయ్య,కొండారెడ్డి సుమన్,నర్సింహా గౌడ్,కమ్మరి జనార్దన్ చారి, గోవింద్ నాయక్,చిల్కమర్రి నరసింహ, తేజశ్వర్,నరసింహ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## గడ్డపోతారం మున్సిపల్ కో - ఆప్షన్ సభ్యుల ఎన్నిక

జిన్నారం, మే 5 (ప్రజాదర్బార్):గడ్డపోతారం పురపాలక సంఘంలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల ప్రక్రియ మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్, వైస్ చైర్మన్ లక్ష్మగొని మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకట రామయ్య ఆధ్వర్యంలో సక్రమంగా జరిగింది. ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కౌన్సిలర్లు, అధికారులు చురుకుగా పాల్గొని ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.అల్పసంఖ్యాక విభాగంలో ఏండీ సమీర్, రైనా ఖాతున్ లు ఏకగ్రీవంగా కో-ఆప్షన్ సభ్యులుగా ఎంపిక కావడం విశేషం. జనరల్ విభాగంలో మంగలి రవీందర్, పులిగిల్ల లక్ష్మీప్రకాశ్ చారి లు పోటీ చేసి, ఓటింగ్ విధానం ద్వారా విజయం సాధించారు. ఎన్నికల ప్రక్రియలో సభ్యులంతా పాల్గొని ప్రజాస్వామ్య విధానాన్ని ప్రతిబింబించారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ, గడ్డపోతారం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. తమపై విశ్వాసం ఉంచి కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నందుకు మున్సిపల్




సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్ మాట్లాడుతూ, కొత్త సభ్యులు మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## రైతులు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

### -లారీలు, గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 5( ప్రజా దర్బార్ ): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మంగళవారం గద్వాల మండలం లోని చెనుగోనుపల్లి, అనంత పురం1, బసల్ చెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అధికం గా ఉండి, లారీలు తక్కువగా ఉండటం వలన కొనుగోలు ప్రక్రియ ఆలస్య మై రైతులు చాలా రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తు న్నదని గమనించిన కలెక్టర్, అవసరమైన మేరకు అదనపు లారీలు ఏర్పాటు చేసి వెంటనే మిల్లులకు తరలిం చాలని అధికారులను ఆదేశిం చారు. ప్రతి కేంద్రంకు రోజుకు కనీసం నాలుగు లారీలు పంపించి రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యమును సంబం ధిత మిల్లు లకు తరలించాలన్నారు. రైతులు ఎండలో ఎక్కువసేపు వేచి ఉండ కుండా తక్షణ చర్యలు తీసుకో వాలని తెలిపారు.ధాన్యం ఎక్కు వగా వచ్చిన కేంద్రాలకు ప్రాధా న్యత ఇచ్చి, సమీప మిల్లులకు పంపడం ద్వారా సమయం ఆదా అవుతుందన్నారు. ప్రతి కేంద్రానికి నిర్దిష్టంగా సమీపంలోని మిల్లులను కేటాయించి, అధికా రిక ఆదేశాల ప్రకారం మాత్రమే కొనుగోలు చేసిన ధాన్య మును లారీల్లో తరలించాల న్నారు. గన్నీ సంచుల కొరతపై స్పందించిన కలెక్టర్ పాత, దెబ్బతి న్న సంచుల ను వాడకుండా కొత్త గన్నీలు వెంటనే సరఫరా చేయా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రాల వారీగా అవసరాన్ని అంచనా వేసి సరిపడా గన్నీలను పంపిణీ చేయాలని సూచించారు.కేంద్రాల్లోనీ రిజిస్ట ర్లలో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు, మిల్లులకు రవాణా చేసిన వివరాలు, ఫోన్ నంబర్లు, తదితర తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రోజూ కేంద్రంలో ఉన్న ధాన్యం నిల్వలు, తేమ శాతం వచ్చిన పరిమాణం, పంపిన లోడ్ల వివరాలను నమోదు చేసి అప్‌డేట్



చేయాలని ఆదేశిం చారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తిన ప్పుడు వెంటనే వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేసి సంబంధిత ఉన్నతాధికారులతో తక్షణ పరి ష్కారం పొందాలని ఆయా కేంద్రాల ఇన్చార్జిలకు, అధికారులకు సూ చించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబె ట్టిన ధాన్యం వర్షం పడితే తడవకుండా సాయం త్రం ఇంటికి వెళ్లే ముందు టార్పా లెన్స్ కప్పి వెళ్లాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా చూ డాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, అవకతవకలకు పాల్పడితే సంబంధిత కేంద్రాల ఇన్చార్జిలు, అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించా రు. అనంతపురం కొనుగోలు కేం ద్రం సమీపంలో ఉన్న రైతువేదికలో ఉంచిన గన్ని సంచులు, టార్పా లెన్స్, తదితర కలెక్టర్ పరిశీలిం చారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యంను, లారీల్లో మిల్లులకు తరలిస్తున్న ధాన్యం బస్తాలను పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడారు.ఈ తని ఖీలో డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, డిపిఎం అరుణ, ఏఈఓ లు ఉషశ్రీ, రవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన తమిళనాడు ప్రజలు

### -మతోన్మాద పార్టీని ఒక్క సీటుకే పరిమితం చేసిన తమిళ ప్రజలకు అభినందనలు




### -బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య

(ప్రజా దర్బార్ .నేరేడుచర్ల) తమిళనాడు ప్రజలు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ,బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ అన్నారు తమిళనాడు రాష్ట్రంలో నిన్న వెలువడిన అసెంబ్లీ ఫలితాల లో దళపతి విజయ్ అనూహ్యంగా ముఖ్యమంత్రి పీఠానికి చేరువలోకి రావడాన్ని హర్షిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో టపాసులు పేల్చుతూ మిఠాయిలు పంచుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశంలో హేతువాదానికి పెద్ద పేట వేసే రాష్ట్రంగా గుర్తింపు పొందిన తమిళనాడు రాష్ట్రంలో ఒక దళితుడు ముఖ్యమంత్రి కావడం దక్షిణాది రాష్ట్రాల్లో జరగబోయే రాజకీయ మార్పుకు శ్రీకారమని, గతంలో ఉత్తర భారత దేశంలో అట్టడుగు వర్గాలకు చెందిన పేద వర్గాల వారు శాసనసభకు ఎన్నికైన సందర్భాలు అనేకం ఉన్నాయని ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రారంభం అయ్యిందని తన వ్యక్తిగత డ్రైవరు కొడుకుకు టికెట్ ఇచ్చి దళపతి విజయ్ సాధారణ వ్యక్తిని ఎమ్మెల్యే చేశారని ఇది ఎంతో హర్షించదగ్గ పరిణామం అని తెలుగు రాష్ట్రాలకు కూడా ఈ సాంప్రదాయం వస్తే బాగుంటుందని తెలంగాణలో కార్పొరేట్ రాజకీయాలు రాజ్యశీ ఏలుతన్నాయని ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గానికి యాభై నుంచి 100 కోట్ల రూపాయలు ఖర్చు రావడం వల్ల పేద మధ్యతరగతి వర్గాల వారు నీతి నిజాయితీగల వారు రాజకీయాలలో సేవాభావంతో పనిచేసే వారికి పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని ఈ సంప్రదాయానికి ఇంతటితో స్వస్తిపలకాలనీ వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, మంద భిక్షం మాదిగ, బత్తిని శ్రీనివాస్ గౌడ్ కుర్రి నర్సయ్య, కొదమగుండ్ల నాగరాజు, అమరారపు చిన్న అబ్రహం, బండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ లో...
## -జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల శాఖ అధికారుల నిర్లక్ష్యం.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 5 (ప్రజా దర్బార్):దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్ పైనే బిజి నెస్ చేసుకునే విధంగా రూపు దిద్దిన బ్యాటరీ మొబైల్ బిజినెస్ సైకిల్ బిజినెస్ చేసుకునే విధంగా పైన గొడుగు ఉండాలి కానీ అది లేకుండానే పంపిణీ చేసిన జిల్లా అధికార యంత్రాంగం గత నెల 13వ తారీఖున పంపిణీ దాదాపు 15 జిల్లా లోని దివ్యాంగులకు ఇవ్వడం జరిగింది ఇంతవ రకు పైన బిజినెస్ కు ఉపయోగపడే టాప్ గొడుగు ఇంతవ రకు ఫిటింగ్ చేయలేదు అదే ఫిటింగ్ చేసినట్లయితే దివ్యాంగులు ఏదో రకమైన బిజినెస్ దాంట్లో చేసుకుం టారు అసలే ఎండాకాలం అన్నం పెట్టి మంచి నీళ్లు ఇవ్వని విధంగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ దివ్యాం గులపై అంత నిర్లక్ష్యమా దివ్యాంగుల హక్కు లు భంగం కలిగించే విధంగా ఉందని దివ్యాంగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దివ్యాంగులు బిజినెస్ కి ఉపయో గపడే పై టాప్ గొడుగులు ఒకటి రెండు రోజుల్లో ఫిట్టింగ్ చేయాలి ఇంకా నిర్లక్ష్యం వహిస్తే జోగు లాంబ గద్వాల జిల్లా



దివ్యాంగుల సంక్షేమ శాఖను ముట్టడిస్తాం ఇట్టి సమస్యను పరిష్కరించాలని సోషల్ మీడియా ద్వారా జిల్లా అధికారులకు జిల్లా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు టెంకాయలు చంటి బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన
## బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి





జగిత్యాల ప్రతినిధి మే 05 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం కేంద్రం బట్టపల్లి పోతారం గ్రామాలలో వడ్ల కేంద్రాలను పరిశీలించారు. మాజీ మంత్రి దీ=షా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి . మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడుతునెలరోజుల నుండి వడ్ల కేంద్రాలలో వడ్లు అలాగే ఉంటున్నాయనిఇప్పటికి తూకం మొదలు కాలేదని హమాలీలు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారువడ్ల కొనుగోలు పైన ప్రభుత్వానికి ముందు చూపు లేదని ఎద్దేవా చేశారు మ్యాచర్ 16 ఉన్నప్పుడు తూకం వేసిన అది ఆన్లోడ్ అయ్యే సమయానికి 12 , 10 మ్యాచర్ ఉంటుందని ధాన్యం బరువు తగ్గిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారుఆ నష్టం రైతు పైన వేయకుండా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రంలో తూకం వేసినప్పుడు ఉన్న బరువుతోనే వారికి నగదు చెల్లించా లని సూచించారు అమాలి ఇబ్బంది లేకుండ వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు

# అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం





అల్వాల్, మే 5 (ప్రజాదర్బార్): బక్రీద్ పండుగ నేపథ్యంలో అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు, మత పెద్దలు, స్థానిక ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రాంతీయంగా శాంతియుతంగా, ఐకమత్యంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యలను ముందుగానే పరిష్కరించేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయని తెలిపారు. డీసీ భోగేశ్వరులు మాట్లాడుతూ పండుగ సందర్భంగా అవసరమైన సదుపాయాలు కల్పించే బాధ్యత జిహెచ్ఎంసి పై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఐ వీరబాబు, అడ్మిన్ ఎస్సై తరుణ్, ఎస్సై రాఘవేందర్ రెడ్డి, ఎస్సై దేవేందర్, ఎస్సై మల్లేష్, ఎస్సై తులసిరామ్, ఎస్సై గీత, మత పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతులను, నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మే 5: రైతుల వద్ద పలు దఫాలుగా పత్తి పంటను కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించకుండా, నిరుద్యోగులకు జాబ్ ఇప్పిస్తానంటూ మోసం చేస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్న నిందితుడు మహమ్మద్ రఫీక్ ను సోమవారం రూరల్ పోలీస్ లు అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇతనిపై ఇప్పటివరకు ఆదిలాబాద్ రూరల్, తలమడుగు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో 4 కేసులు నమోదు చేయబడినట్లు తెలిపారు. బాధితుల వద్ద పత్తి పంటను కొనుగోలు చేసి డబ్బులను తిరిగి చెల్లించకుండా ముగ్గురు రైతులను లక్షల్లో మోసం చేశారని మంగళవారం డిఎస్పి వెల్లడించారు.ఇందులో నలుగురు బాధితులు ఉన్నారని వీరికి దాదాపు లక్షల్లో డబ్బులు ఇవ్వవలసి ఉందనీ తెలిపారు. వారికి తిరిగి చెల్లించకుండా కాలయాపన చేస్తూ, మోసం చేస్తున్న కారణంగా ఇతనిపై పలు దఫాలుగా 4 కేసులు



నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని,డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించిన ఎడల మీ స్వగృహం వద్దకు వచ్చి పోలీసులు కేసును నమోదు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్

కల్వకుర్తి మే 5 (ప్రజాదర్బార్) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. మంగళవారం ఉదయం 6 గంటలకే ఊర్కొండ మండల పరిధిలోని ఉరుకొండపేట, ముచ్చర్లపల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణాల పురోగతి, నాణ్యత, ప్రభుత్వ నిబంధనల అమలు తదితర అంశాలను అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను దశల వారీగా ఆధార్ లింక్ చేసిన బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు.అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్,చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ముచ్చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్‌కు అక్కడి గ్రామస్తులు పలు సమస్యలను వివరించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల లోపం, మరమ్మత్తుల అవసరం వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిపై వెంటనే స్పందించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత అధికారులను తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రామ సందర్శనలో భాగంగా ఊరుకొండపేటలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి దర్శనానంతరం జిల్లా కలెక్టర్ కు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెంట పిడి హౌసింగ్ సంగప్ప, ఊరుకొండ తాహసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు
# ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు



ములుగు జిల్లా ప్రతినిధి, మే 05(ప్రజాదర్బార్): రైతులకు ఆయిల్ ఫామ్ పంట తో అధిక లాభాలు చేకూరే అవకాశం ఉందని, ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ రైతులు సేద్యం చేసే పంటల డిమాండ్ సప్లై లపై ధర నిర్ణయం అవుతుందని,మార్కెట్లో డిమాండ్ కలిగిన పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. నిత్యవసర సరుకుగా ఉన్న వంట నూనె నిల్వలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని,ఆయిల్ పంటకు మంచి డిమాండ్ ఉందని రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ఆసక్తి కనబరుస్తూ ఇతర రైతులకు కూడా దాని ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు లో అంతర్గత పంటలను కూడా సేద్యం చేసుకోవచ్చని దీని ద్వారా రైతులు రెండు పంటల ద్వారా ఆదాయం లభించే అవకాశం ఉంటుందని, ఒకసారి ఆయిల్ ఫామ్ సాగుబడి చేస్తే 30 సంవత్సరాల వరకు నిరంతర పంట దిగుబడితో ఆదాయం సమకూరుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. ముందుగా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 1,069 మంది రైతుకు 3,562.40 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఒక ఎకరాకు ప్రభుత్వం వివిధ అంశాలలో 50 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఉద్యానవన పంటలకు కూడా సబ్సిడీ అందిస్తుందని రైతులు పంట మార్పిడికి అంతర్గత పంటలు ఉద్యానవన పంటలపై జిల్లా రైతులు ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లెపల్లి రాజేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, డిసిఓ రామ్మోహన్, కె ఎన్ బయోసైన్స్ కంపెనీ యం డి సుధా రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార నిర్వహణకు
# పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలి

## - సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్




సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి (మే 5) : వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ గోల్డ్ షాప్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించిగోల్డ్ షాప్ యజమానులకు భద్రతా అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే ఉన్నదని, ఆర్థికపరమైన వ్యాపార సముదాయాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, రక్షణ చర్యలు సైతం తీసుకునేలా షాప్ యజమానులను మోటివేట్ చేయాలని జిల్లా ఎస్పీ నర్సింహా సూచించారని తెలిపారు. కరీంనగర్ పట్టణంలో పట్టపగలు బంగారం దుకాణం జరిగిన దోపిడీ ఘటనను ఈ సందర్భంగా వారికి వివరించారు. బంగారు దుకాణాలలో అత్యాధునికమైన సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విలువైన ఆభరణాలు సేఫ్ లాకర్లలో ఉంచాలని సేఫ్ లాకర్ లేనట్లయితే వస్తువులు రాత్రిపూట దుకాణంలో ఉంచకూడదని హెచ్చరించారు. ప్రజలకు, వ్యాపారాలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుందని, స్వీయ రక్షణ చర్యలు సైతం యజమానులు పాటించాలని ఈ సందర్భంగా కోరారు. బంగారం విలువ పెరిగిన కొద్ది దోపిడీలు పెరుగుతున్నాయని వీటి నుండి రక్షణ పొందటానికి వ్యక్తిగత రక్షణ చర్యలు చాలా ముఖ్యమైన తెలిపారు. వాచ్మెన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దుకాణంలో బంగారం వస్తువులను ప్రదర్శించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిల్డింగ్ నిర్మాణంలో పూర్తి స్థాయిలో కాంక్రీట్ ఉపయోగించాలని కోరారు. రాత్రి సమయంలో 24 గంటలు పోలీసు బీట్ సిస్టం పెంచడం జరిగినది అన్నారు. అనుకోని సంఘటనలు జరిగి బాధపడే దానికంటే ముందస్తుగానే రక్షణ పరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోల్డ్ షాప్ యజమానులు, గోల్డ్ షాప్ సంఘం అధ్యక్షులు అంతటి విజయ్, రాములు,మధు ఇతర వ్యాపారులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి
## చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోవద్దు

ప్రజాదర్బార్ హుజూర్నగర్ మే5: త్వరలో రానున్న బక్రీద్ పండగ సందర్భంగా పోలీస్ శాఖ అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని దీనిలో భాగంగా హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో మత పెద్దలకు, గోరక్షణ సంఘాలకు సమావేశం నిర్వహించారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని కోరారు. అక్రమ రవాణాకు సంబంధించి సర్కిల్ పరిధిలో సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తామని. పశువులను అక్రమంగా రవాణా పై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని తెలిపారు. పశువుల అక్రమ రవాణా జరుగుతుందంటూ ఎవరు కూడా రోడ్లను అడ్డగించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని సూచించారు. అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక




పోలీసులకు తెలియజేయాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ చరమంద రాజు, ఎస్సై మోహన్, ఎస్సై బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. తుకారాం రాథోడ్

భద్రాద్రి కొత్తగూడెం, మే 05/ ప్రజా దర్బార్: జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డా. తుకారాం రాథోడ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన జిల్లాలోని డిపిఎంఓలు, ఎస్‌యూఓలు, హెచ్ఈలు, పిఎంఓఓలు, ఫార్మసీ అధికారులు మరియు ల్యాబ్ టెక్నీషియన్లతో జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా ఆర్‌డిటి కిట్లు, హెచ్ఐవి, సిఫిలిస్ మరియు డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్ల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కిట్ల కొరత ఉంటే వెంటనే ఈ-ఔషధి' పోర్టల్ ద్వారా ఇండెంట్ పెట్టాలని ఫార్మసీ అధికారులకు సూచించారు. వ్యాధి పర్యవేక్షణలో కీలకమైన ఐహెచ్ఐపీ పోర్టల్‌లో ఎస్, ఎల్, పి ఫార్మాట్లను సకాలంలో అప్‌డేట్ చేయాలని ఎంపిహెచ్ఏ (ఎఫ్), ల్యాబ్ టెక్నీషియన్లను ఆదేశించారు. రికార్డుల నిర్వహణలో లోపాలు తలెత్తినా, పోర్టల్ అప్‌డేట్లలో జాప్యం చేసినా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, నావా సంస్థ వారి సిఎస్ఆర్ నిధులతో శేఖరం



బంజార యూపిహెచ్‌సిలో నిర్మించిన నూతన వ్యాక్సిన్ గదిని డీఎంహెచ్‌వో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య రంగ బలోపేతానికి నావా సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం ప్రజలకు మరింత మేలు చేకూరుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నావా సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, శ్రీనివాస్, యూపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో సాయి స్మృతి ప్రతిభ..
# రైతు కుటుంబానికి గర్వకారణం..

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మే 5: ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రతిభకు వేదికలేనని జైనథ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ల సాయి స్మృతి మరోసారి నిరూపించింది. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలోని అన్ని జెడ్పీ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి 96 శాతం ఫలితాన్ని నమోదు చేసింది. సాయి స్మృతి సాధించిన ఘనతపై జిల్లా యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన లక్ష్యం, కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టమేమీ కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందనడానికి సాయి స్మృతి ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఇతర విద్యార్థులు కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఇందులో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు జరగక

## -కాంటాలు అయిన మక్కలు ట్రాన్స్పోర్ట్ పోకపోవడంతో రైతులు ఇబ్బందులు-బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భారీ ధర్నా



వర్ధన్నపేట (ప్రజాదర్బార్) మే 5 వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మక్కలు , వరి ధాన్యం కొనుగోలు జరగక కాంటాలు అయిన మక్కలు ట్రాన్స్పోర్ట్ పోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ,రాష్ట్ర ప్రభుత్వం రైతును మోసం చేస్తున్నదని రైతుకు భరోసాగా మార్కెట్లో రైతులతో మాట్లాడి అనంతరం జాతీయ రహదారి 563పై ధర్నా చేసిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీ నరసయ్య,రాష్ట్ర జిల్లా పార్టీ వ్యవహారాల ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు,కొండేటి శ్రీధర్ , రాష్ట్ర అధికారప్రతినిది వన్నాల వెంకట రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్ రావు. సిద్ధం నరేష్. రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గార్లపాటి మంజులరెడ్డి. వర్ధన్నపేట నియోజకవర్గం కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి బిజెపి వర్ధన్నపేట మండల అధ్యక్షులు అడప రాజు. పంతిని మరియు కట్ర్యాల గ్రామ సర్పంచులు హర్షణ పెల్లి శ్రీరాం భూపాల్. . రాయపురం రమ్య రాజు .బిజెపి జిల్లా నాయకులు. మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి .రాయ పురం కుమారస్వామి. కుందూరు మహేందర్ రెడ్డి నాంపల్లి యాకయ్య . పంజా వెంకటేశ్వర్లు. పెద్దూరు రాజు. కొండేటి సత్యం. ఐత రవి కూడికల శ్రీధర్ పొనుగోటి వెంకట్రావు .మరియు బీజేపీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నరసయ్య మరియు జిల్లా ఇన్చార్జ్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలు చేయడంలో విఫలమైందని రైతుల నుంచి ధాన్యం సేకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మొద్దు నిద్ర వహిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కమిషన్ల కోసం మాత్రమే మంత్రిగా పనిచేస్తున్నారని రైతులకు మద్దతు ధర లభించేలా కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేయకుండా వారి స్వలాభాల కోసం రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం గోనె సంచులు మరియు అవసరమైన అన్ని రకాల వస్తువులను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వాటిని రైతులకు అందించకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతుల నుంచి గోన సంచులను కొనిపించి వారికి నష్టం చేకూర్చే విధంగా పనిచేస్తుంది కాంగ్రెస్ నాయకులకు కమిషన్లు అందే విధంగా పనిచేసుకుంటూ పోతావుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులు పండించిన పంటను సక్రమంగా కొనుగోలు చేసి వారికి కావలసిన అన్ని రకాల వ్యవస్థలను ఏర్పాటు చేసి రైతులను ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఎంతో మంది రైతులు చనిపోతున్న వారికి భీమా చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని రైతులకు అందించవలసిన రైతు భరోసాను సకాలంలో అందించకుండా కమిషన్ల కోసం మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా రైతుల బాధలను తెలుసుకున్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ జిల్లా మార్కెట్ డి ఎం కు ఫోన్ చేసి రైతుల సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా ట్రాన్స్పోర్ట్ వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందుల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మహిళలకు, బాలికలకు ధైర్యం “భరోసా కేంద్రం
# భరోసా కేంద్రాన్ని, షీ టీమ్స్ కార్యాలయం పరిశీలన

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్...



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మే 5:ఎలాంటి అవసరమైన మహిళలకు, అతివలకు, విద్యార్థినులకు, చిన్నారులకు భరోసా కేంద్రం ధైర్యాన్ని కల్పించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆదిలాబాద్ పట్టణంలోని భరోసా కేంద్రాన్ని, షీ టీం కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వేధింపులకు గాని, దాడులకు గాని గురైన యెడల వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని లేదా భరోసా సెంటర్, షీ టీం ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు క్రమేపి తగ్గించడం కోసం కృషి చేయాలని సూచించారు. భరోసా సెంటర్ లో, షీ టీం కేంద్రాలలో భార్యాభర్తల మధ్య సమస్యలతో సతమతమవుతున్న దంపతులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిస్తూ లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకొని, న్యాయం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి. ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించాలిఅని, వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. రద్ధి ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి. విద్యాసంస్థల్లో ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలి అని ఆదేశించారు. హింస, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, భద్రత అందించడం భరోసా కేంద్రాల ముఖ్య లక్ష్యం. బాధితులకు న్యాయం జరిగేలా చూడటం, చట్టపరమైన ప్రక్రియలలో సహాయం అందించడం.

# పంట అవశేషాలు కాల్చే సమయంలో
# జాగ్రత్తలు పాటించాలి :ఎస్సై తోట తిరుపతి



బెజ్జంకి,మే 5 (ప్రజాదర్బార్): పంట అవశేషాలు కాల్చే సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై తోట తిరుపతి అన్నారు.మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్ లో మంగళవారం పత్రిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతీ ఒక్కరూ విధిగా పాటించాలని అన్నారు.వాహనాదారులు హెల్మెట్,సీటు బెల్టు లేనిది వాహనం నడపొద్దని అన్నారు.వేసవికాలంలో పిల్లలను తమ తల్లిదండ్రులు వాగులు,చెరువులు,కాలువల పరిసర ప్రాంతాలకు వెళ్ళనివ్వొద్దన్నారు. ఎండలు తీవ్రమైన పరిస్థితుల్లో రైతులు పంట వ్యర్థాలు కాల్చే సమయంలో తమ పక్కకు గల పంట చేనులోని అగ్ని వ్యాప్తి చెందకుండా జాగ్రత్త వహించాలన్నారు.మండల ప్రజలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..

## అంతర్రాష్ట్ర దొంగలకు రాష్ట్ర ముఖ్యమంత్రికి లింకు పెడతావా..?

**- తీరు మార్చుకోకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు గట్టి బుద్ధి చెప్తారు..- 2014 నుండి 23 వరకు జరిగిన దోపిడీ, దొంగతనాలు, హత్యలకు నాటి సీఎం కేసీఆర్ బాధ్యత వహిస్తాడా..?- బండి సంజయ్ కి దమ్ముంటే కాళేశ్వరం కేసులో కేసీఆర్ కేటీఆర్ కు సీబీఐ ద్వారా నోటీసులు ఇప్పించాలి..- కరీంనగర్ లో పీఎంజే జువెల్లరీ బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి..**



ప్రజాదర్బార్,కరీంనగర్: కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కరీంనగర్ లో పీఎంజే జ్యువెల్లరీ షాప్ లో ఆదివారం జరిగిన సంఘటనలు గాయపడ్డ బాధితులను కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో మంత్రి అడ్లూరి మంగళవారం పరామర్శించారు. అనంతరం కరీంనగర్ లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.. కరీంనగర్ జువెల్లరీ షాప్ లో జరిగిన దొంగతనం కాల్పుల ఘటన దురాదృష్టకరమని మంత్రి అడ్లూరి అన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి వివరించారు. కరీంనగర్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకోవడానికి 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, నేరస్తులను పట్టుకోవడానికి ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. బాధితుల పరామర్శ పేరుతో కరీంనగర్ కు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోటికి వచ్చిన విధంగా మాట్లాడారని మంత్రి మండిపడ్డారు. అంతర్రాష్ట్ర దొంగలను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రితో పరిచయం ఉందని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దోపిడీలు, దొంగతనాలు, హత్యలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తాడా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో కేటీఆర్ అక్రమంగా సంపాదించుకొని జన్వాడాలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకొని విలాసవంతమైన జీవితం గడుపుతున్న విషయాన్ని తెలంగాణ ప్రజలకు చూపించాలని నాటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి గారు డ్రోన్ కెమెరా ద్వారా ఫామ్ హౌస్ చిత్రీకరణ చేస్తే నాటి ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారిపై అక్రమ కేసు బనాయించి చెంచల్ గుడా జైలుకి పంపించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపిన టీఆర్ఎస్ నాయకులు నేడు అంతర్రాష్ట్ర దొంగలకు ముఖ్యమంత్రి గారికి సంబంధాలు ఉన్నాయని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జువెల్లరీ దాడి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు రాలేదని కేటీఆర్ చేసిన ఆరోపణ లు ఎలాంటి వాస్తవం లేదని మంత్రి అన్నారు. సంఘటన జరిగిన రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్ రావు తదితరులు పరామర్శించారని మంత్రి గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంథనిలో జరిగిన జంట హత్యల ఘటనలో ఇద్దరు న్యాయవాదులు మరణిస్తే నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఎందుకు బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి మరణ వాంగ్మూలంలో సైతం బీఆర్ఎస్ నాయకులకు తమ హత్యకు సంబంధం ఉందని చెప్పినప్పటికీ నాడు ప్రభుత్వంలో ఉన్న కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నేరెళ్ల దళితులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తే ఎందుకు నేటికీ కేటీఆర్ నోరు మెదప లేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది మరణిస్తే బాధితులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు పరామర్శించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి దురాదృష్ట సంఘటన జరిగిన ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహాయక చర్యలు అందించడంలో ముందుంటున్నారని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకొని కాళేశ్వరం కేసులో సీబీఐ ద్వారా కేసీఆర్ కు నోటీసులు ఇప్పించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ఫలితాలపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. సినీ నటుడిగా రాణించి పార్టీ ప్రారంభించిన ఎనిమిది నెలల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీ రామారావు కు సైతం ఓటమి తప్పలేదని గుర్తు చేశారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన పార్టీ బీజేపీ అని దళితులు, బీసీల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జ్యువెల్లరీ నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

## - సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



నార్కట్ పల్లి మే 05 (ప్రజాదర్బార్) నల్లగొండ జిల్లాలో రానున్న 15 రోజులు యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ తెలిపారు. మంగళవారం ఆయన జిల్లాలోని చిట్యాల మండలంలోని పెదకాపర్తి లో ధాన్యం కొనుగోలు కేంద్రం, వట్టిమర్తిలో రైస్ మిల్లును తనిఖీ చేసిన అనంతరం నార్కట్ పల్లిలోని కామినేని ఆస్పత్రి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ధాన్యం కొనుగోలు ఏజెన్సీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లాలో అధికారులు, సిబ్బంది ధాన్యం సేకరణ బాగా చేస్తున్నారని, అయితే ఇంకా వేగం పెంచాలని,ధాన్యం సేకరణ తక్కువగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అలాగే పెండింగ్ ఉన్నచోట ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని,కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ను వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని, ధాన్యం అమ్మిన రైతులకు జాప్యం లేకుండా చెల్లింపులు చేయాలని, తూకం, ట్రాన్స్పోర్ట్, హమాలి,మిల్లుల వద్ద ఆన్ లోడింగ్ వేగంగా జరిగేలా చూడాలన్నారు.ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వడదెబ్బకు గురికాకుండా, టెంట్లు, తాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వాహనాల కేటాయింపును ఎప్పటికప్పుడు ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమీక్షిస్తూ ప్రతిరోజు వాహనాలను అవసరమున్న చోటుకు తరలించేలా చూడాలన్నారు.ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన టార్పాలిన్లు సమకూర్చిందని, అంతేకాకుండా మిల్లర్ల చార్జీలు కూడా చెల్లించడం జరిగిందని, బాయిల్డ్ రైస్ టార్గెట్ అడ్వాన్స్ గా ఇచ్చామని తెలిపారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా 11 కోట్ల కొత్త గన్ని బ్యాగులు తీసుకురావడం జరిగిందని చెప్పారు. అందువల్ల మిల్లర్లు ధాన్యం సేకరణలో పూర్తి సహకారం అందించాలని మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని కోరారు.రానున్న రెండు వారాలు యుద్ధ ప్రాతిపదికన పని చేసి ధాన్యం కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత దాన్యం సేకరణ లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లాలో రబీ ధాన్యం సేకరణ వివరాలను కమిషనర్ కు తెలియజేస్తూ నల్గొండ జిల్లాలో రబీ దాన్యం సేకరణకై 457 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 800 లారీలను మిల్లులకు కేటాయించడం జరిగిందని, మిల్లుల వద్ద ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకునేందుకు లారీలతో పాటు,అవసరమైనంత మంది హమాలీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాన్యం సేకరణ పై ప్రతిరోజు టెలీ, వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమీక్షించడమే కాకుండా, మిల్లర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, ట్రాన్స్పోర్ట్, సహకార, మార్కెటింగ్, రెవెన్యూ, ఇతర అధికారులు నల్గొండ జిల్లాలో దాన్యం సేకరణ కు తీసుకుంటున్న చర్యలపై వివరించారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## --ఎమ్మెల్యే సత్యనారాయణ రావు.



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మే 5. చిట్యాల మండలంలోని జుక్కల్ గ్రామంలోని బి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంట మార్పిడి పద్ధతులను అవలంబించి,ఉద్యానవన పంటలు మరియు ఆయిల్ ఫామ్ సాగును పెంచుకోవాలని సూచించారు.దీంతో రైతుల ఆదాయం పెరిగి ఆర్థికంగా బలపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,ఉద్యానవన శాఖ అధికారి,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి గారు,సంబంధిత శాఖ అధికారులు,ఎమ్మార్వో, ఎంపీడీవో, స్థానిక ప్రజా ప్రతినిధులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ యువకులను అభినందించిన సంగెం ఎస్ఐ కే వంశీకృష్ణ.



సంగెం ప్రజాదర్బార్ మే 5.రైతుకు తీవ్రంగా నష్టపోయారు సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామంలో కన్నీరు పెట్టుకున్నారు ఈదురుగాలికి మంటలు వ్యాపించి ఇరువై ఎకరాల మొక్కజొన్న చేను చొప్ప పశువులకు మేత లేకుండా కాలి బూడిద అయిపోయింది మంటలు గాలికి మంటలు మండుకుంటూ గ్రామానికి వ్యాపించకుండా ముందు జాగ్రత్త ఈవిషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి వేల్పుల రాజు గ్రామస్తులతో కలిసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం తెలుసుకున్న సంగెం ఎస్ఐ కే వంశీకృష్ణ పోలీసు బృందంతో వచ్చి కానిస్టేబుల్ వీరన్న , గ్రామ యువకులు ప్రశాంత్ అడ్డగట్ల సుమన్ సహాయంతో అత్యంత చొరవ తీసుకుని చాకచక్యంగా వ్యవహరించి ట్రాక్టర్ తో గుంతలు తవ్వి నీళ్ల తో మంటలు ఆర్పారు దీంతో గ్రామస్తులు పోలీసులను అభినందించారు అలాగే ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో యువకులు అత్యవసర పరిస్థితులను సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకురావడానికి కృషి చేయాలని ఇలాంటి వాటికి పోలీసుల ప్రోత్సాహం ఉంటుంది వారిని కానిస్టేబుల్ వీరన్న ను యువకులను అభినందించారు.

## ఈనెల 7న శ్రీ హనుమాన్ భక్తుల శోభాయాత్ర



మంగపేట, మే 05 (ప్రజాదర్బార్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురంలో ఈనెల 7 న సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం నుండి కమలాపురం పురవీధులలో హనుమాన్ శోభాయాత్ర మహా వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురుస్వామి లింగంపల్లి శ్రీనివాసరావు స్వామి తో పాటు పలువురు గురుస్వామి తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ శ్రీ హనుమాన్ శోభయాత్ర కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన వెంకట చిన్నయ్య చారి ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీరామ భక్త హనుమాన్ జీవిత గాధను వివరించి హనుమాన్ మాలల అవశ్యకతను వివరిస్తారని తెలిపారు. ఈ శోభాయాత్రకు మంగపేట కమలాపురం తదితర గ్రామాల నుంచి అంజన్న మాల ధరించిన భక్తులు భారీగా తరలివచ్చి శోభాయాత్రను విజయవంతం చేయాలని గురుస్వాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమశీలో కమలాపురం శ్రీ భక్తాంజనేయ స్వామి హనుమాన్ మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

## జక్రాన్ పల్లి సబ్ స్టేషన్ లో 0.8 మెగావాట్ల ప్లాంట్ ను ప్రారంభించిన సీయండి



నిజామాబాద్ మే 05: ప్రజాదర్బార్ ప్రతినిధి: మంగళవారం నిజామాబాద్ సర్కిల్ డిమ్పల్లి డివిజన్ పరిధిలోని 33/11 కేవీ జక్రాన్పల్లి సబ్స్టేషన్లో 0.8 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్ను మంగళ వారం టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రారంభించారు. ఆయన వివరాలు వెల్లడిస్తూ అత్యవసర పరిస్థితుల్లో పట్టణ ఫీడర్లకు విద్యుత్ సరఫరా చేయగల సామర్థ్యం ఉంటుందని, కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. విద్యుత్ గ్రిడ్కు సుమారు 43 ఆంపియర్ల లోడ్ ఇంజెక్ట్ చేస్తున్నామని చెప్పారు. పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచుతూ, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి టీజీ ఎన్పీడీసీఎల్ ముందడుగు వేస్తోందని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్.ఈ పి.వి రాజేశ్వర రావు, డీ.ఈ డి. వెంకటరమణ, డీ.ఈ హరిచంద్, ఏడీఈలు, తోట రాజశేఖర్, ఆర్ బాలేష్ కుమార్, కె నటరాజ్, బాలచందర్, ఏఈలు డి ప్రవీణ్ కుమార్, ఏ కాశీనాథ్, సాయిలు, భవిత తో పాటు ఎంఆర్టీ, ఆపరేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోనాల మండల టాపర్‌గా బిజ్జూరి అన్విక రికార్డు

సోనాల ప్రజాదర్బార్ మే 05 సోనాల మండలానికి చెందిన బిజ్జూరి అన్విక పదవ తరగతి పరీక్షల్లో 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆమె డి% బిజ్జూరి సుమన్ రెడ్డి పుత్రిక. అత్యధిక మార్కులు సాధించి తోటి విద్యార్థులకు మార్గదర్శకురాలిగా నిలిచింది.రైతు కుటుంబంలో జన్మించిన అన్విక, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపింది. తనకు విద్యాబోధన చేసిన గురువులకు కృతజ్ఞతలు తెలియజేసింది.

# నేటితో ముగియనున్న కొత్తూరు మున్సిపల్ పాలక వర్గం పదవీ, బాధ్యతలు

### - యిక అందరు మాజీ లే..!- పుర పోరుకు సిద్ధం అవుతున్న ఆశవాహులు.- ప్రాదేశిక ఎన్నికల ముందే మున్సిపల్ ఎన్నికలు.- ప్రయత్నాలు షురూ చేసిన ఆశావాహులు.- రిజర్వేషన్ల పైనే గంపెడు ఆశలు.- జరిగిన సర్పంచ్ ఎలక్షన్ లలో హవా చూపిన కాంగ్రెస్.- 12 వార్డులలో మహిళలు పోటీ చేయొచ్చు

కొత్తూరు,మే 05 (ప్రజా దర్బార్ ): నూతనంగా ఏర్పాటు అయినా కొత్తూరు మున్సిపాలిటీ నూతన పాలక వర్గం పదవీ, బాధ్యతలు నేటితో ముగియనున్నాయి.రెండవ సారి జరిగే కొత్తూరు మున్సిపాలిటీలో ఎన్నికల కోసం బరిలో నిలిచేందుకు ఆశావాహులు ఉవ్విళ్ళు ఊరుతున్నారు.మొన్నటి వరకు హోరాహోరీగా సాగిన పల్లె పోరు ముగిసిపోయింది. గెలిచిన సర్పంచులు పదవీ స్వీకరణ తరువాత ఇక పుర పోరుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలకు వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తుంది. పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగించిన నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలకు ప్రకటనకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం చూపుతుంది.కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ ఎన్నికలపై దృష్టి సారించి దీనిపై చర్చలు కూడా కొనసాగిస్తున్నారు.ఇటీవలే షాద్ నగర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయడంకా ఎగురవేసి షాద్ నగర్ మున్సిపాలిటీని దక్కించుకుంది.ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికలలో అత్యధిక సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కి నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ గట్టి పోటీని ఇచ్చింది. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మాత్రం కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో గెలుపొందారు. ఇక స్వతంత్రులుగా గెలిచిన అభ్యర్థులు మెల్లిమెల్లిగా కాంగ్రెస్ పార్టీ గూటికి చేరుకుంటున్నారు. ఇదిలా ఉండగా పంచాయతీలో బిజెపి అంత ప్రభావం చూపలేకపోయింది.

**- ఆగస్టులో మున్సిపల్ ఎన్నికలు.?**

సర్పంచి ఎన్నికలు పూర్తయిన వెంటనే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని ప్రజలు రాజకీయ పార్టీలు భావించాయి. ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు బదులు మున్సిపల్ ఎన్నికలకు వెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది. దీనికోసం కసరత్తు కూడా ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహిస్తే ఈ మధ్య సమయంలో ప్రాదేశిక ఎన్నికలపై ప్రజల నాడి తెలుసుకొని అవకాశం దొరుకుతుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుంది. మున్సిపల్ ఎన్నికలు ఆగస్టు నెలలో పూర్తయితే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై దృష్టి పెట్టె అవకాశం ఉంది.కాగా ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించగా మధ్యన్తరంగా ఏడు మున్సిపల్ లకు ఎన్నికలు నిర్వహించాల్సి వుంది.

**-పుర పోరు రంగంలోకి ఆశావాహులు.**

మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్షంగా ఎన్నికలకు సంకెతాలు స్పష్టంగా ఇవ్వడంతో పట్టణాల్లో ఆశావాహులు పుర పోరుకు రంగంలోకి దిగుతున్నారు. పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా ముఖ్య నేతలకు సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. దీంతో కొత్తూరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో రిజర్వేషన్ ప్రకటించకున్న ఆశావాహులు మాత్రం అనుకూలమైన వార్డుల్లో ఇప్పటికే తేరచాటుగా మద్దతును కూడగట్టుకుంటున్న ఆశావాహులు తమకు రిజర్వేషన్లు కలసి రావాలని ఆశిస్తున్నారు. దీంతోపాటు పార్టీ టికెట్ల కోసం ఇన్చార్జిలను ప్రసన్నం చేసుకునే పని మొదలుపెట్టారు.అయితే మున్సిపాలిటీలను గంపగుత్తగా దక్కించుకునేందుకు ఈసారి ప్రణాళిక బద్ధంగా వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం చేసుకుంటుంది. కీలక పదవుల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా చెప్పినట్లే సమాచారం.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకునే నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలు వాడి వేడిగా జరిగే అవకాశం ఉంటుంది.

**ఏడు మున్సిపాలిటీలకు ఎన్నికలు.**

కొత్తూరు మండలాన్ని రెండు మండలాలుగా విభజించడంతో కొత్తూరు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చారు. కొత్తగా ఏర్పాటు అయినా కొత్తూరు మున్సిపాలిటీకి ఎన్నికలు 2020 డిసెంబర్ నెలలో జరగగా 2026,మే 7న మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మధ్యతరంగా జరిగిన 7 మున్సిపాలిటీలకు ప్రస్తుతం ఎన్నకలు జరగనున్నాయి.2026 మే 7 న మున్సిపల్ పాలక వర్గం బాధ్యతలు స్వీకరించగా నేటి అర్ధరాత్రితో ముగియనున్నాయి.

**-మున్సిపల్ ఛైర్మెన్ ఇక జెనరల్.**

మున్సిపల్ శాఖ నిబంధనల ప్రకారం ఒకసారి బీసీ మహిళ కానీ జనరల్ కానీ కుల ప్రాతిపదికన మున్సిపల్ చైర్మన్, చైర్ పర్సన్ పదవిని కేటాయిస్తే రెండోసారి కూడా అదే ప్రాతిపదికన మున్సిపల్ చైర్మన్, చైర్ పర్సన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కొత్తూరు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చి మొట్టమొదటిసారిగా ఎన్నికలు నిర్వహించగా బీసీ మహిళను చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. రెండవసారి జరిగే కొత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ ఛైర్మెన్ జెనరల్ కు కేటాయించారు. యింకా వార్డుల వారిగా రిజర్వేషన్ ప్రకటించకున్న ఆశావాహులు వార్డులలోని ప్రజలను కలుస్తున్నారు.

**12 వార్డులలో పోటీ చేయొచ్చు.**

కొత్తూరు మున్సిపాలిటీ ఎన్నికలలోని 12 వార్డుల కుల ప్రా తిపధికనా రిజర్వేషన్ ప్రకటించకున్న ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ తో 12 వార్డులలో మహిళలు పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఒకవేళ రిజర్వేషన్ ప్రాతిపదికన పురుషులకు లేకున్నా వారి సతీమణులను పోటీలలో నిలబెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**-మున్సిపాలిటీని దక్కించుకునేందుకు పార్టీల వ్యూహ, ప్రతి వ్యూహాలు.**

కొత్తూరు మున్సిపాలిటీకి మధ్యంతర ఎన్నికలు జరుగుతుండడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రాజకీయ వ్యూహ, ప్రతి వ్యూహాలు




చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటైనా కొత్తూరు మున్సిపాలిటీలో జరిగిన మొదటి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. అప్పుడు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో వుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొనసాగుతున్న నేపథ్యంలో కొత్తూరు మున్సిపాలిటీలో జరిగే రెండవ సారి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేసే అవకాశాలు ఎక్కువగా వున్నాయని రాజకీయ నాయకులు అంచనా వేస్తున్నారు. కాగా కొత్తూరు మున్సిపాలిటీని దక్కించుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు రాజకీయ కసరత్తును ముమ్మరం చేస్తున్నారు.

**మీడియాకు అనుమతి లేకుండానే ముగించేశారు.**

పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలలో సైతం మీడియాకు అనుమతి ఉంటుంది. మున్సిపల్ సమావేశాలలో మాత్రం మీడియాకు అనుమతి లేదు. బడ్జెట్, పాలకవర్గం సమావేశంలో ఏమి జరిగింది అనేది ప్రజలకు తెలపాల్సిన మీడియాకు అనుమతి లేకపోవడంతో నిధులు ఏ పనులకు కేటాయించారు. మున్సిపల్ కు వచ్చే పన్నులు వాటి ఖర్చులు, మిగులు ఎంత అనేది ప్రజలకు తెలియ పరిచని పరిస్థితి.

**వాళ్ళు, వీళ్ళు, జాంతానై...**

కొత్తూరు మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలలో 12 వార్డులకు కుల ప్రాతిపదికన రిజర్వేషన్ కేటాయిస్తే పోటీలో ఉండెందుకు అన్ని కులాలు, అన్ని పార్టీల నాయకులు సిద్దంగా వున్నారు. మమ్మల్ని కాదని వార్డులో నిలిచేందుకు ప్రయత్నిస్తే వాళ్ళు, వీళ్ళు, జాంతానై అనేందుకు సిద్దంగా వున్నారనే వాదనలు లేకపోలేదు.

**ఇక ఎవరు, ఏ పార్టీ అనేది వెయిట్...**

ఇసారి జరిగే కొత్తూరు మున్సిపల్ పోరులో ఓటర్లు ఎవరికి పట్టం కడతారు అనేది ముందుంది.ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మూడు పార్టీల నాయకులు పోటీలలో ఉండగా చైర్మన్ ఎవరికి దక్కెది అనేది ఓటర్ల చేతిలో వుంది. వెయిట్ అండ్ సీ....

## దైనందిక జీవితంలో వ్యాయామం తప్పనిసరి. మేయర్ కొలగాని. శ్రీనివాస్

ప్రజాదర్బార్ కరీంనగర్ :కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ రన్నర్స్, సైక్లింగ్ అసోసియేషన్ వారి సహకారంతో మే 10న జరిగే ప్రోమో రన్ వాల్ పోస్టర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఉత్సాహవంతులైన యువతి, యువకులు పాల్గొనాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం రన్నింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పసుల మహేష్ మాట్లాడుతూ నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని ఇప్పటికే డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు ,ప్రోత్సాహపరిచేందుకే 10కె రన్ ఉపయోగకరంగా




ఉంటుందన్నారు.ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి కరీంనగర్ రన్ ఇన్చార్జ్ ఆదిత్య దేవి సభ్యులు ,నునిగని రాజు ,సోమ శేఖర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల మంజూరుకై.. నిరాహార దీక్ష చేపట్టిన రాజోలి మండల ప్రజలు

అలంపూర్ నియోజకవర్గం, మే 5 ప్రజా దర్బార్ : జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, మండల కేంద్రమైన రాజోలిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ కాలేజీ సాధన సమితి సభ్యులతో పాటు మండల ప్రజలు మంగళవారం ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. రాజోలి గాంధీ చౌక్ లో ఏర్పాటుచేసిన నిరాహార దీక్ష శిబిరంలో.. గ్రామ మాజీ ఉపసర్పంచ్ మార్లబీడు గోపాల్ మరియు గ్రామ ఉపసర్పంచ్ సంధ్య లు పాల్గొని, రాజోలిలో ప్రభుత్వ కళాశాల కోసం నిరాహార దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం తెలుపుతూ.. నిరాహార దీక్షలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. మండల కేంద్రమైన రాజోలిలో ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు పై చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీని కారణంతో నిరుపేద విద్యార్థులు పై చదువులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ సంధ్య మాట్లాడుతూ రాజోలి మండల పరిధిలో.. మాన్దొడ్డి ,తుమ్మెళ్ళ, పెద్ద తాండ్రపాడు మరియు రాజోలి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి ప్రతి ఏటా వందల కొలది విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణులవుతున్నారు. ఉన్నత చదువులు చదువుకోవాలని పిల్లల్లో ఆసక్తి ,శ్రద్ధ ఉన్నప్పటికీ సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని, దీని కారణంతో నిరుపేద విద్యార్థులు పై చదువులకు దూరం అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాజోలి గాంధీ చౌక్



లో ఏర్పాటుచేసిన నిరాహార దీక్ష శిబిరంలో.. గ్రామ మాజీ ఉపసర్పంచ్ మార్లబీడు గోపాల్ మరియు గ్రామ ఉపసర్పంచ్ సంధ్య లు పాల్గొని, రాజోలిలో ప్రభుత్వ కళాశాల కోసం నిరాహార దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం తెలుపుతూ.. నిరాహార దీక్షలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా దూర ప్రాంతాలకు వెళ్లి పేద పిల్లలు చదువుకోలేక నిరాశతో తమ గ్రామంలోనే ఉంటూ చేనేత కార్మికులు గాను, మెకానికులుగాను ,దినసరి కూలీలు గాను మారుతున్నారని.. సంబంధిత ఉన్నతాధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి రాజోలి లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాజోలి మండల ప్రజలతో పాటు కాలేజీ సాధన సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు.

## ఎస్ఎస్ సి ఫలితాల్లో సత్తా చాటిన నవ జ్యోతి స్కూల్ విద్యార్థులు.



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే, 5,పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన నవ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ ఇందిరా మేడం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ పదవ తరగతి ఫలితాల్లో ఓం ప్రకాష్ జీనా, జోష్ణప్రియలు 587 మార్కులు సాధించగా 550 మార్కులు సాధించిన 71 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువే కాకుండా ఏ పనినైనా కష్టంగా కాకుండా ఇష్టంగా చేసినపుడే విజయం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇంచార్జ్ కె. రామిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల టాపర్‌గా బిజ్జూరి అన్విక రికార్డు

సోనాల ప్రజాదర్బార్ మే 05 సోనాల మండలానికి చెందిన బిజ్జూరి అన్విక పదవ తరగతి పరీక్షల్లో 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆమె డి% బిజ్జూరి సుమన్ రెడ్డి పుత్రిక. అత్యధిక మార్కులు సాధించి తోటి విద్యార్థులకు మార్గదర్శకురాలిగా నిలిచింది.రైతు కుటుంబంలో జన్మించిన అన్విక, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపింది. తనకు విద్యాబోధన చేసిన గురువులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గాజుల పోతన్న, ప్రధాన కార్యదర్శి పోతన్నతో పాటు చెట్లపల్లి అనిల్, రామయ్య సదానందం, కార్డర్ల శ్రీనివాస్, మారిశెట్టి దయా సాగర్, సలిగంటి చంద్రకాంత్ తదితరులు అన్వికను సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగం సాధించి, తల్లిదండ్రులు మరియు సమాజానికి గర్వకారణంగా నిలవాలని పూలే వెల్ఫేర్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# ఆస్తుల డ్యామేజ్ కేసులో నిందితునికి 1 నెల జైలు శిక్ష మరియు జరిమానా

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

**గద్వాల క్రైమ్ మే 05 ( ప్రజా దర్బార్):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అలంపూర్ అలంపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆక్సిజన్ కు సంబంధించిన,అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పై,వేసిన సిమెంట్ బెడ్ ను డ్యామేజ్ చేసినందుకు గాను నిందితుడు నాగరాజుకు ఫస్ట్ ఏ.డీ.జే కోర్టు మహబూబ్నగర్ గౌరవ న్యాయమూర్తి శ్రీ కే. కళ్యాణ్ చక్రవర్తి గారు ఒక నెల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిన ట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు.కేసు వివరాలు గత 2022 వ సంవత్సరంలో అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆక్సిజన్ సంబంధించిన,అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పై, సిమెంట్ బెడ్ వేయుటకు అలంపూర్ గ్రామానికి చెందిన ఆర్. నాగరాజు, తండ్రి సవరన్న, వయసు: 54 సంవత్సరాలు, కులం మాదిగ, వృత్తి: కూలీ అలంపూర్ అనే ఒక వ్యక్తి కాంట్రాక్టర్ వద్దకు పనికి వచ్చాడు. అనంతరం నాలుగు నెలలు గడిచిన కూడా కాంట్రాక్టర్ అతనికి డబ్బులు ఇవ్వలేదని, నేను వేసిన సిమెంట్ బెడ్ ను, నేనే తొలగిస్తానని, తేది 02-04-2022 న ఆర్. నాగరాజు ప్రభుత్వ ఆసుపత్రి లోపల సిమెంట్ బెడ్ ను డ్యామేజ్ చేయడం జరిగింది. ఇట్టి విషయమై ఆసుపత్రి సిబ్బంది చెప్పిన కూడా వినలేదు. తర్వాత డ్యూటీ డాక్టర్ చుక్క పరశురామ్ పోలీస్ వారికి కాల్ చేస్తానని కాల్ చేయడంతో అతను అక్కడి నుంచి పారిపో యాడు. ఇట్టి విషయమై ఆసుపత్రి ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ అయిన డాక్టర్ చుక్కా పరశు రాం, గారు తేది 04-04-2022 న అలంపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అలంపూర్ ఎస్సై శ్రీహరి గారు దర్యాప్తు పూర్తి చేసి



నేరస్తుడిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసులో అలంపూర్ ఎస్సై శ్రీహరి తేది:11-06-2022న కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల్ డి.ఎస్పి వై.మొగిలయ్య, అలంపూర్ సర్కిల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ ల పర్యవేక్షణలో కేసు విచారణ జరిగింది. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇ. కిరణ్ కుమార్ రెడ్డి గారు వాదనలు సమర్థవంతంగా వినిపించగా కోర్టు లైసెన్ ఆఫీసర్ ఏ. ఎస్సై. కే. నరసింహులు, సాక్షులను హాజరు పరచుటలో కీలక సహకారం అందించారు.ఇరుపక్షాల వాదనలు, సమర్పించిన సాక్షాదారాలు సమగ్రంగా పరిశీలించిన అనంతరం నేరం స్పష్టంగా రుజువై నట్టు కోర్టు తేల్చి, నిందితునికి ఒక నెల జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. కేసు దర్యాప్తు అధికారులు సమర్థవంతంగా విచారణ నిర్వహించి కోర్టులో బలమైన సాక్ష్యాలు సమర్పించడం వల్ల ఈ కేసులో శిక్ష పడడం సాధ్యమైందని, జిల్లాలో కన్విక్షన్ రేటు పెంచే దిశగా పోలీసులు కట్టుదిట్టంగా పనిచేస్తున్నారని ఎస్పీ గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అప్పటి కేసు దర్యాప్తు అధికారి ఎస్సై శ్రీహరి, ప్రస్తుత ఎస్సై రామకృష్ణ, సి.డి.ఓ. కానిస్టేబుల్ మాబాషా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. కిరణ్ కుమార్ రెడ్డి, కోర్టు లైసన్ ఆఫీసర్ ఏ.ఎస్సై. కే. నరసింహులు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**-యువతకు ఉపాధి అవకాశాలు: నాయకుల పిలుపు**




**భువనగిరి,ప్రజాదర్బార్ మే 5:** భువనగిరిలో మే 8,9,10 తేదీలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను హోటల్ వివేరాలో ఆవిష్కరించారు.ఈ మేళాను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,వేముల వీరేశం,మందుల సామెల్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో జాబ్ మేళా ఉపయోగపడుతుందని,ఎక్కువ మంది యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నాయకులు సూచించారు.

# చర్లలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక పర్యటన

- **ఇందిరమ్మ ఇండ్లకు నాణ్యత తప్పనిసరి**
- **ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి**
- **రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**







**చర్ల మే 5 ప్రజాదర్బార్ :** చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృత పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సత్యనారాయణపురం గ్రామంలోని పెద్దపల్లి--ముమ్మిడివరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. రైతులకు అందుతున్న మౌలిక సదుపాయాలు---టార్పాలిన్లు, హమాలీలు, తాగునీరు---సరిపడా ఉన్నాయా అనే విషయాన్ని తనిఖీ చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, లోడింగ్ కోసం తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. పునాది నుంచి స్లాబ్ వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణ సామగ్రి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని చెప్పారు. గ్రామంలో మంజూరైన 27 ఇళ్లలో 25 ఇళ్లు వివిధ దశల్లో కొనసాగుతుండగా, మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన గృహ వసతి కల్పించడమే లక్ష్యమని, పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. తదుపరి చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. మేటర్నిటీ వార్డు, డయాలసిస్ కేంద్రం, ఓపీ విభాగం, మందుల నిల్వ గది, వంటగది వంటి విభాగాలను సందర్శించారు. ఓపీ విభాగంలో రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా స్టాక్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని సూచించారు. రోగులకు శుభ్రతతో కూడిన పోషకాహారం అందించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి అత్యవసర సేవలపై సమీక్షించారు. సమయానికి స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీటి కొరతను గుర్తించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ ముకేశ్, ఏఓ లావణ్య, మిషన్ భగీరథ ఏఈలు అరుణ్, రాము, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్లు రాంప్రసాద్, రవికుమార్, తిరుపతిరావు, జాన్ తదితర అధికారులు పాల్గొన్నారూ.

## బోరంచు శ్రీకాంత్ రెడ్డికి సన్మానం చేసిన ఎంపీడీవో..



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మే 5:** ఇటీవల నూతనంగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డిని మంగళవారం మావల ఎంపీడీవో కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చైర్మన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అభినందనలు తెలిపారు.చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం సమర్థంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మావల పంచాయతీ సెక్రటరీ దుర్గయ్య, బట్టి సార్గం పంచాయతీ సెక్రటరీ మహేందర్, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, బట్టి సార్గం సర్పంచ్ మిట్టపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సిబ్బంది ధర్మేందర్, ప్రవీణ్, ఖాన్ షబ్బీర్, భూమన్న, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**మిర్యాలగూడ మే (ప్రజా దర్బార్):**-పోలీసుల భగీరథ ప్రయత్నంతో 10 రోజుల క్రితం మతిస్థిమితం కోల్పోయిన తల్లి దగ్గర నుంచి అదృశ్యమైన చిన్నారి క్షేమంగా కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని రాజీవ్ తండాకు చెందిన చిన్నారి లక్ష్మి మానసిక దివ్యాంగురాలైన తల్లి దివ్య ఏప్రిల్ 25వ తేదీన బయటకు తీసుకువెళ్లి ఎక్కడో వదిలేసి వచ్చింది. విషయం తెలుసుకున్న దివ్య తల్లి ఏప్రిల్ 27వ తేదీన టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకొని సమాచారాన్ని అన్ని పోలీస్ స్టేషన్ లకు తెలియపరిచి అన్ని బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు అతికించి మరియు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి పాప ఆచూకీ కనుక్కునేందుకు గత 10 రోజుల నుండి విశ్వప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది అన్నారు.మే 4వ తేదీన సాయంత్రం 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో పోలీసు వారు సమాచారాన్ని మీడియా మిత్రుల ద్వారా తెలియపరచడం జరిగింది. ఆఖరి ప్రయత్నం గా మిర్యాలగూడ పోలీసులు డీఎస్పీ రాజశేఖర్ రాజు 1 టౌన్ సీఐ నాగభూషణం రావు 2 టౌన్ సీఐ జెట్టి సోమ



నరసయ్య 1 టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి మరియు 30 మంది సిబ్బందితో మిర్యాలగూడ టౌన్ ను 30 విభాగాలుగా విభజించి తీవ్రమైన గాలింపు చేపట్టగా ఈ సమాచారం గత 10 రోజులుగా పాపకు ఆశ్రయం ఇస్తున్న ఒక మహిళ తెలుసుకొని ఈరోజు పాపను పోలీసు వారికి అప్పగించింది ఈ పాపను పోలీసులు తల్లి మరియు అమ్మమ్మ సమక్షంలో స్త్రీ సంక్షేమ శాఖ వారికి అప్పగించడం జరిగింది. పాపను కనుగొనే విషయంలో సురక్షిత ప్రాంతానికి తరలించడంలో సహకరించిన మీడియా మిత్రులకు మిర్యాలగూడ పోలీస్ సిబ్బందికి నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉరి వేసుకుని తాపీ మేస్త్రి ఆత్మహత్య

**రెబ్బెన : మే 5,(ప్రజాదర్బార్)** మద్యపానానికి బానిసైన గజ్జెల్లి అశోక్ (35), అనే తాపీ మేస్త్రి రెబ్బెన మండలం, గోలేటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే అశోక్‌కు 11 సంవత్సరాల క్రితం రమ్యతో వివాహం కాగా వారికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. అశోక్ గత 6 సంవత్సరాలుగా మంథని మండలం, రామయ్యపల్లిలో భార్య, పిల్లలతో కలిసి నివసిస్తూ, అక్కడ మేస్త్రీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే, మద్యానికి బానిసైన అశోక్, మద్యం సేవించి ఇంటికి వచ్చిన ప్రతిసారీ తన భార్యతో గొడవపడేవాడు. ఈ విషయంలో అశోక్ తల్లి శశికళ అతడికి అంతలా సర్ది చెప్పిన అశోక్ ప్రవర్తన లో మార్పు రాలేదు. ఇదిలా ఉండగా గత నెల 30వ తేదీన, ఎప్పటిలాగే మద్యం సేవించి ఇంటికి వచ్చిన అశోక్, తన భార్యతో గొడవపడి, రెబ్బెన మండలం, గోలేటిలో నివసిస్తున్న తన తల్లి వద్దకు వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. అయితే, సోమవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన అశోక్, రాత్రి 10.30 గంటలకు ఇంట్లోకి వెళ్లి గడియ పెట్టుకున్నాడు. అతని తల్లి



అంత పిలిచినా తలుపు తెరవకపోవడంతో, ఇరుగుపొరుగు వారి సహాయంతో తలుపు తెరిచి చూడగా, అతను ఇంట్లోని ఉరి వేసుకుని కనిపించాడు. ఆ తర్వాత 108కి సమాచారం అందించగా, అతడిని అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అశోక్ మరణించినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి శశికళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోంది.

## మిర్యాలగూడ ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**మిర్యాలగూడ మే 5 ప్రజా దర్బార్:**-మిర్యాలగూడ లో ఎరువులు విత్తనాల దుకాణాలను వ్యవసాయ అధికారి ఏం రుషేంద్రమని దుకాణాల్లో ఆకస్మిక తనఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని దుకాణాల్లో పూర్తిస్థాయి తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. లూజు విత్తనాలు నాణ్యతలేని విత్తనాలను అమ్మి తే చర్యలు తప్పవని హెచ్చరించారు .కొనుగోలు చేసిన ప్రతి రైతు రశీదు తీసుకోవాలని సూచించారు .అన్ని రకాల విత్తనాల దిగుబడి ఒకే రకంగా ఉంటుంది. రైతులు కొన్ని రకాల విత్తనాలే అధిక దిగుబడి వస్తాయనే అపోహ పడ కుండా అందుబాటులో ఉన్న విత్తనాలను విత్తుకోవాలి లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్త నాలు కొనాలి రశీదులు జాగ్రత్తగా ఉంచుకోవాలి అధిక ధరలకు అమ్మితే



డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమ ములో మిర్యాలగూడ అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి షఫి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్రంలో నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 5 (ప్రజా దర్బ)** నాగర్‌కర్నూల్ జిల్లాలోని గవర్నమెంట్ హైస్కూల్లో ఈరోజు అభినందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సోషల్ పోరం మరియు క్లాస్ మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి సాంఘిక శాస్త్రం (సోషల్) సబ్జెక్టులో నూటికి నూరు మార్కులు సాధించిన 21 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా. ప్రపుల్ చంద్రా రెడ్డి, డా. రమేష్ చంద్ర, తిరుమల ఎలక్ట్రికల్ సంస్థకు చెందిన టి. జనార్ధన్, ఎన్ఆర్ఐ కె. జ్యోతి కిశోర్‌ల సహకారంతో ప్రతి విద్యార్థికి రూ. 1,116 నగదు పురస్కారం అందజేశారు. అలాగే విద్యార్థులను ఉత్తమ ఫలితాలకు దారితీసిన సోషల్ టీచర్‌ను ప్రత్యేకంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ ఏ. రమేష్ కుమార్ విద్యార్థులను అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగితే అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ వాస రాఘవేంద్ర రాఘవేందర్, జిల్లా సోషల్ పోరం అధ్యక్షుడు కృష్ణమోహన్, ప్రతినిధులు సువర్ణ, కెపీ ప్రసాద్, చంద్రశేఖర్, రాములు, నిరంజన్, ఎల్. వేణుగౌడ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ బేతంపూడి సొసైటీ చైర్మన్ గా లక్కినేని సురేందర్



**టేకులపల్లి, మే 05( ప్రజాదర్బార్) :** టేకులపల్లి మండల సహకార పరపతి సంఘం బేతంపూడి (పీఏసీఎస్) చైర్మన్ గా లక్కినేని సురేందర్ రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు తీర్పు మేరకు జిల్లా సొసైటీ అనుబంధం అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.ఆదినారాయణ చేతుల మీదుగా సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సందర్భంగా టేకులపల్లి మండల



బీఆర్ఎస్ నాయకులు బోడ బాలు నాయక్, బానోత్ రామా నాయక్, జాలాది అప్పారావు, చీమల సత్యనారాయణ, గుగులోతు లక్ష్మ, లకావత్ నాకా, పూల్ సింగ్, ఆంగోత్ లక్పతి, గూగులోత్ కృష్ణ, బానోతు లాలు, ఉండేటి బసవయ్య, బానోతు రవి, రవీందర్, టేకులపల్లి మండల బీఆర్ఎస్ కార్యకర్తలు, బేతంపూడి పీఏసీఎస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## తిర్యాణి పీఏసీఎస్ చైర్మన్‌గా చుంచు శ్రీనివాస్‌కు

**- జిల్లా కలెక్టరేట్‌లో డీసీఓ మోహన్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**

**తిర్యాణి, ప్రజాదర్బార్ 05:** తిర్యాణి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా మాజీ చైర్మన్ చుంచు శ్రీనివాస్‌కు తిరిగి బాధ్యతలు అప్పగించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో డీసీఓ మోహన్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. బాధ్యతల స్వీకరణ తేదీని త్వరలో ప్రకటిస్తామని చుంచు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఆయన అభిమానుల్లో సంబరాలు మొదలయ్యాయి, పదవి బాధ్యతలు మళ్లీ అప్పజెప్పడంతో



అతని కుటుంబ సభ్యులు అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

**- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి**
**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**- చర్ల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్**







**భద్రాద్రి కొత్తగూడెం మే 05 ప్రజా దర్బార్** చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృత పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లు,సామాజిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆకస్మికంగా పరిశీలిం చి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సత్యనా రాయణపురం గ్రామంలోని పెద్దిపల్లి--ముమ్మి డివరం ధాన్యం కొనుగోలు కేంద్రా లను కలెక్టర్ సందర్శిం చారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం పరిమాణం, కొనుగోలు ప్రక్రియ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకు న్నారు. కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ టార్పాలిన్లు, హమాలీలు, తాగునీరు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని, సమ స్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసు కురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయడానికి తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు .అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం సత్యనారాయణపురం గ్రామంలో జరుగు తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కాకర్లపూడి విజయలక్ష్మి పూర్తి చేసిన ఇల్లు, చినిగిరి రాజు రూఫ్ స్థాయిలో ఉన్న ఇల్లు, కారం నాగరాజు స్లాబ్ దశలో ఉన్న ఇల్లు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పునాది నుంచి స్లాబ్ వరకు ప్రతి దశలో ఇంజనీరింగ్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతి,నాణ్యతపై సమీక్ష నిర్వహిస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సిమెంట్, ఇసుక, ఇనుము వంటి నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూడాలని, పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామంలో మంజూరైన 27 ఇళ్లలో 25 ఇళ్లు వివిధ దశల్లో కొనసాగుతుండగా, మిగిలిన ఇళ్లకు గ్రౌండింగ్ వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన గృహ వసతి కల్పించడమే లక్ష్యమని, పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. మెటర్నిటీ వార్డు, డయాలసిస్ కేంద్రం, మందుల నిల్వ గది, వంటగది, అవుట్ పేషెంట్ విభాగం తదితర విభాగాలను సందర్శించి సేవల నాణ్యతను తనిఖీ చేశారు. ఓపీ విభాగంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మందుల నిల్వలను పరిశీలించి అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా స్టాక్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని సూచించారు. రోగులకు అందించే ఆహారం నాణ్యతపై దృష్టి సారిస్తూ శుభ్రతతో కూడిన పోషకాహారం అందించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి అత్యవసర సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకుని, సమయానికి స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీటి కొరత ఉన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నిరంతర నీటి సరఫరా కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, శుభ్రత, మౌలిక సదుపాయాలు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ ముకేశ్ ,ఏ ఓ లావణ్య, మిషన్ భగీరథ ఏఈ లు అరుణ్,రాము, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్లు రాంప్రసాద్, రవికుమార్, తిరుపతిరావు, జాన్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుర్రంపేట లో ధాన్యం కొనుగోలు ప్రారంభం



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మే 5.** భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కోడూరు రమేష్ గౌడ్ ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంగేడు సొసైటీ సీఈవో చర్ల రవి, ఉపసర్పంచ్ సుధాకర్, వార్డు మెంబర్లు రాజు, రామ్ చందర్, నారాయణ భానుచందర్, చిరంజీవి, శివ, సమ్మయ్య, సంపత్, రాజు, సీతారాం తదితరులు ఉన్నారు.

## ఉచిత సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారీస్



**పాల్వంచ ప్రజదర్బార్ మేఎ5:** పాల్వంచ బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పాల్గొన్నారు. వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని పిల్లల కోసం ఉచితంగా నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను కార్పొరేటర్ గారు, 38వ డివిజన్ ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా అక్కడున్న బాలలను ప్రోత్సహిస్తూ, రాబోయే రోజుల్లో ఇలాంటి సమ్మర్ క్యాంప్‌లను మరింత విస్తృతంగా నిర్వహించి, ఎక్కువ మంది పిల్లలకు ఉపయోగపడేలా చేయాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, 38వ డివిజన్‌లో గెలుపొందిన సందర్భంగా కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ని బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# బాలల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

**- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి**
**- నర్సాపూర్ లో వికాసం**
**- వికలాంగుల పునరావాస కేంద్రం, భవిత కేంద్రం సందర్శన**





**నర్సాపూర్ మే 5( ప్రజా దర్బార్ ):** రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు,కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, అపర్ణ, బి వచన్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని వికాసం వికలాంగుల పునరావాస కేంద్రాన్ని, భవిత కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. వికలాంగుల పునరావాస కేంద్రంలో బాల బాలికల సంరక్షణ కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆమె అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ఈ కేంద్రంలో శారీరక వైకల్యం కలిగిన వికలాంగుల చిన్నారిని చూసి చలించి ఆ చిన్నారికి ఆపరేషన్ ద్వారా వైకల్యాన్ని సరి చేసే అవకాశం ఉన్నందున సరి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కేంద్రాలలోని చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అంతేగాక భవిత కేంద్రాలు ఆదర్శవంతంగా పనిచేస్తున్నాయని చిన్నారులకు ఆటపాటలతో కూడిన నైపుణ్యాలు నేర్పుతుండడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ ఆరోగ్యం మెరుగైన విద్య ఆరోగ్యం సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. పిల్లలపై దాడులు అరికట్టడానికి కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. . అంతకుషముందు మెదక్ జిల్లాకు మొట్టమొదటిసారిగా వచ్చిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి తో పాటు సభ్యులను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి హేమ భార్గవి, రామాయంపేట సిడిపిఓ స్వరూప, డిసిపిఓ నాగరాజు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్





మిర్యాలగూడ పట్టణం గుమస్తాల కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన గుమస్తాల కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీకి వచ్చే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెత్త,చెదారం, చెట్ల తొలగింపు తో పాటు, రోడ్డును డోజర్ తో గుంతలు పూడ్చి సమాంతరం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలోని డ్రైన్లు త్రీఫేజ్ పవర్, ప్రతి ఇంటికి ఎర్తింగ్, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. ప్రతి ఇంటిపై వాటర్ ట్యాంకులకు నీటిని ఎక్కించి నీటి సరఫరాను పరిశీలించాలని, అలాగే ప్రతి ఇంట్లో వైరింగ్ తో పాటు, ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అన్ని పనులు వేగంగా పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. బుధవారంలోగా వాటర్ ట్యాంకులను నీటితో నింపడం ,ప్రతి ఇంటికి నీటి సరఫరాను తనిఖీ చేయడం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రతి ఇంట్లో టాప్ కనెక్షన్ తో పాటు, బల్బులు, ఇతర సౌకర్యాలు చూడాలన్నారు. ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ ఉండడం, పైపులు పగిలిపోవడం లేదా భవిష్యత్తులో సమస్యలు వచ్చేలా ఉండకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ ప్రారంభానికి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లన్నీ చూడాలని, అలాగే ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే సభా వేదిక, ఇతర ఏర్పాట్లను కూడా చేయాలని , అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్ర న్నితనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



**మద్దూర్ మున్సిపాలిటీ మే 5 (ప్రజా దర్బార్ )మద్దూరు:** సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్. ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రిసెప్షన్ , గైనిక్, పీడియాట్రిక్, ల్యాబ్, మేల్ వార్డ్, ఫార్మాసిస్ట్, ఆపరేషన్ థియేటర్, ఇంజెక్షన్ గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగుల బంధువులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. చిన్నారుల వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఒక మోడల్ కేంద్రంగా ఉండాలని, అందుకు అవసరమైన వసతి,సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రిలో ఆర్థోపెడిక్, ఈఎన్ టీ వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడి విభాగాల వారీగా రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారని వాకబు చేశారు. ఆస్పత్రి ప్రహరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వకర్త డాక్టర్ మల్లికార్జున్, ఆర్.ఎంవో పావని, పీఆర్ ఏ ఈ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో దోపిడీ ఆపాలి

**-సీపీఎం నేత సిర్పంగి స్వామి డిమాండ్**



**వలిగొండ,ప్రజాదర్బార్ మే 5:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు, మిల్లర్ల కుమ్మక్కుతో రైతులను దోపిడీ చేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఆరోపించారు. పులిగిల్ల,వలిగొండ గ్రామాల్లో కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. తేమ ,తరుగు పేరుతో బస్తాకు 2 కిలోల వరకు కటింగులు చేస్తున్నారని ,అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. వెంటనే చర్యలు తీసుకుని దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూర శ్రీనివాస్,దుబ్బ లింగం,గర్దాసు నరసింహ,దొడ్డి బిక్షపతి,వేముల నాగరాజు,కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,వనం యాదయ్య,వడ్లకొండ శంకరయ్య,వేముల అమరేందర్, మారబోయిన ముత్యాలు,వడ్డెమాని రవి,వరికుప్పల వెంకటేశం,వేముల నరసింహ,రైతులు లక్ష్మయ్య,కిష్టయ్య, నరసింహ ,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై శిక్షణ ప్రారంభంలి

**-వీధి వ్యాపారులు,మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన**





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,మే 5:** భువనగిరి పట్టణంలోని వీధి వ్యాపారులు,పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులకు 'సర్వ్ సేఫ్ ఫుడ్' శిక్షణ కార్యక్రమం భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ టి. శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్‌పర్సన్ మంజుల దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార తయారీలో పరిశుభ్రత,నాణ్యతా ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. మూడు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో ప్రతిరోజూ 100 మందికి చొప్పున మొత్తం 300 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి రోజు 100 మంది పాల్గొన్నారు. ఆహార భద్రత చట్టాలు,పరిశుభ్రత,సురక్షిత వంట విధానాలపై అధికారుల నుంచి అవగాహన కల్పించారు. పాల్గొన్న వారికి హైజీన్ కిట్లు,సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రతా నియమిత అధికారి పి. స్వాతి,అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆనంద్ ఎన్. రావు,జిల్లా ఆహార భద్రతాధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కె. చంద్రప్రకాష్ రెడ్డి,జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ,నెస్లే ఇండియా సీనియర్ మేనేజర్ వసీం అహ్మద్,నాస్వి ప్రతినిధి రౌషన్ కుమార్,శిక్షకులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు



**-బీజేపీ నేత పాశం భాస్కర్ ఆగ్రహం**

**వలిగొండ,ప్రజాదర్బార్ మే 5:** ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ,రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు ఆలస్యంగా జరుగుతున్నాయని,ఐకేపీ,పీఏసీఎస్ కేంద్రాల్లో వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎండల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొంతమంది మిల్లర్లతో కుమ్మక్కై తేమ,తరుగు పేరుతో కటింగులు చేయడం ఆపాలని,లారీలను ఆలస్యంగా దిగుమతులు చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదిరెడ్డి ,రాచకొండ కృష్ణ,అశోక్ రెడ్డి,రాములు,మంద నర్సింహా,శ్రీనివాస్ ,పద్మా రెడ్డి,రామ నర్సు,జనార్దన్ రెడ్డి, నాగరాజు ,రంజిత్ రెడ్డి,లింగస్వామి గౌడ్,దయాకర్,నరేందర్ రెడ్డి,వెంకటేశం,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అండగా ప్రభుత్వం: మంత్రి పొంగులేటి

**- హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా - రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, మేయర్, ఎమ్మెల్యేల సమక్షంలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి - వేలాదిగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా రైతులు**



**వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే5:** రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని,అన్నదాతకు అండగా నిలిచే ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం -వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సమావేశంలో భూసార పరీక్షలు నిర్వహించుకున్న ఐదుగురు రైతులకు పత్రాలను మంత్రులు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాలో రైతులను ఉద్దేశించి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా సందర్భంగా రైతులను ఉద్దేశించి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఀ పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ మెగా రైతు మేళాకు భారీగా తరలివచ్చిన రైతులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అవసర మైన ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సబ్సిడీపై అందజేస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, ఎకరాకు రూ.12,000 రైతు భరోసా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 25 లక్షల మంది రైతన్నలకు 21 వేల కోట్లకుపైగా రైతులకు ప్రభుత్వం రుణమాఫీ సహాయాన్ని అందించి అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి "భూభారతి" వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ప్రభుత్వం ప్రజల మధ్యకే వెళ్లి, గ్రామాలు, వార్డుల స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. అదే కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలు, మెగా రైతు మేళాలు నిర్వహిస్తూ రైతులకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తున్నామని పేర్కొన్నారు.రైతుల దీవెనలతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు లక్షలాది మంది రైతులకు భారీ స్థాయిలో రుణమాఫీ చేసి అండగా నిలిచినట్లు మంత్రి తెలిపారు. రైతును రాజుగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఎదగడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలే కారణమని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు.ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో కూడా రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలుపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల వెంటే నిలుస్తుందని భరోసా ఇచ్చారు."రైతు బలంగా ఉంటేనే రాష్ట్రం బలపడుతుంది. రైతు ఆనందం -- ప్రభుత్వ ఆనందం" అని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తూ, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడ మే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంద న్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమానికి, ప్రాజెక్టుల గురించి కృషి చేశారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. గతేడాది అత్యధిక వరి పండిన రాష్ట్రంగా మన రాష్ట్రం నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతు సంక్షేమం కోసం క్యాబినెట్లో విస్తృత చర్చ జరిగిందన్నారు. పంటల సాగులో రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నిరుపేదలు బాగుపడాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.

# సినిమాను తలపించిన ఛేజింగ్.. పశువుల స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు

**- దందాకు అడ్డువచ్చాడని గోసంరక్షకుడిపై అమానుష దాడి.. కారును ఎత్తుకెళ్లిన కసాయిలు**
**- నిమిషాల వ్యవధిలోనే కేసు ఛేదించిన కేయూసీ పోలీసులు.. కటకటాల్లో నలుగురు నిందితులు**
**- రూ.20 లక్షల విలువైన 89 మూగజీవాల ప్రాణదానం.. ధర్మసాగర్ గోశాలకు తరలింపు**
**- చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు.. గోరక్షణ సమితులకు సీపీ సన్‌ప్రీత్ సింగ్ కఠిన హెచ్చరిక**






వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)05 మే: బక్రీద్ పండుగ నేపథ్యంలో కాసులకు కక్కుర్తిపడిన కసాయి ముఠా మూగజీవాల స్మగ్లింగ్‌కు తెరలేపి.. అడ్డువచ్చిన గోసంరక్షకుడిపై ప్రాణహాని కలిగించేలా దాడికి పాల్పడిన ఘటన వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో కలకలం రేపింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చింతూరు సంతలో రూ.11 లక్షలు వెచ్చించి 89 ఆవులు, ఎద్దులను కొనుగోలు చేసిన మహమ్మద్ ఇబ్రాహీం కూరేషీ, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ ముకిద్, షేక్ అబ్దుల్ అర్షద్ బృందం వాటిని జహీరాబాద్‌లో రెట్టింపు ధరకు విక్రయించి సొమ్ము చేసుకునేందుకు వ్యూహం పన్నింది. పోలీసుల కళ్లుగప్పేందుకు ప్రధాన రహదారిని వదిలేసి ఖమ్మం, ఇల్లందు, మహబూబాబాద్, జనగామ మీదుగా దొంగచాటుగా కంటైనర్‌లో బయలుదేరగా.. వీరికి ఎస్కార్ట్‌గా ఇన్నోవా కారులో ప్రయాణిస్తూ జనగామ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. సరిగ్గా అదే సమయంలో పశువుల అక్రమ రవాణాను పసిగట్టిన బానావత్ నాగ తన బ్రెజ్జా కారులో కంటైనర్‌ను వెంబడించగా, ఆగ్రహించిన స్మగ్లర్లు తమ దందాకు అడ్డువస్తున్నాడనే కక్షతో అతడిని అంతమొందించాలని పథకం వేశారు. కరుణాపురం బ్రిడ్జి వద్దకు చేరుకునే సరికి మరో స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చిన వ్యక్తులు సైతం అడ్డుకోవడంతో రెచ్చిపోయిన స్మగ్లర్లు బెదిరింపులకు దిగుతూ.. తమ ఇన్నోవా వాహనంతో నాగ కారును ప్రాణాపాయం కలిగేలా అతివేగంతో ఢీకొట్టారు. ఈ క్రమంలో హనుమకొండ చింతగట్టు ఓఆర్ఆర్ వద్ద కారు డివైడర్‌ను ఢీకొని ఆగిపోగా, అందులోంచి బయటకు వచ్చిన నాగ తలమీద ఇనుప రాడ్‌తో అత్యంత అమానుషంగా దాడికి పాల్పడ్డారు. అతడిని తీవ్రంగా గాయపరచడమే కాకుండా అతడి బ్రెజ్జా వాహనాన్ని సైతం దోచుకుని కంటైనర్‌తో సహా పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో వెంటనే అప్రమత్తమైన కేయూసీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ బృందం అత్యధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గిర్నిబావి వద్ద వలపన్ని నలుగురు దుండగులను అదుపులోకి తీసుకుంది. ఏకంగా రూ.20 లక్షల విలువైన 89 మూగజీవాలను ప్రాణాలతో రక్షించి సురక్షితంగా ధర్మసాగర్ గోశాలకు తరలించారు. పరారీలో ఉన్న కంటైనర్ డ్రైవర్ దేవేందర్ సింగ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పోలీసులు.. రవాణాకు వాడిన కంటైనర్, ఇన్నోవా కారుతో పాటు బాధితుడి నుంచి లాక్కున్న బ్రెజ్జా కారును స్వాధీనం చేసుకున్నారు. క్షణాల వ్యవధిలో స్పందించి చాకచక్యంగా కేసును ఛేదించిన హనుమకొండ ఏసీపీ పి.నరసింహారావు, సీఐ ఎస్.రవికుమార్, ఎస్సైలు నవీన్ కుమార్, విజయ్ కుమార్, కళ్యాణ్, రామ్మోహన్, ఇతర పోలీసు సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత ప్రత్యేకంగా అభినందించారు. గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాలను అతిక్రమించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ కఠినంగా హెచ్చరించారు. మూగ జీవాల అక్రమ రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై వరంగల్ కమిషనరేట్ పరిధిలోని గో రక్షణ కమిటీలతో మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా మూగ జీవాల అక్రమ రవాణా నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై గో రక్షణ సమితి సభ్యుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించినట్లు స్పష్టం చేశారు. గోవుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప.. రక్షించే క్రమంలో కమిటీ సభ్యులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాలను వెంబడిస్తూ అత్యంత వేగంగా డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకమని, ఆపే ప్రయత్నంలో నిందితులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని గుర్తుచేశారు. దీనివల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న గో రక్షణ కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లను స్థానిక పోలీసులతో పంచుకోవడం ద్వారా నకిలీ ఫోన్ కాల్స్‌ను అరికట్టవచ్చుని, తద్వారా త్వరితగతిన గోవులను రక్షించే అవకాశం ఉంటుందని వివరించారు. మూగ జీవాలను అక్రమంగా తరలించే వారిని పట్టుకోవడం పోలీసుల బాధ్యతని, ఇలాంటి అమానుష చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్‌కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపీఎస్ మనిషా నేహ్రా, ఏసీపీలు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భీంశర్మ, సతీస్‌బాబు, రవీందర్ రెడ్డితో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు, గో రక్షణ, బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

**- రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య - ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు**



కామారెడ్డి , మే 05 : ( ప్రజాదర్బార్ ప్రతినిధి ): స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి,పొడి చెత్త సేకరణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద,వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా,పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలునిశిత పర్యవేక్షణ చేయాలన్నా రు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిం చాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు.

# సుదర్శన్ రెడ్డిని కలిసిన ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు

**- సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన వినయ్ కుమార్ రెడ్డి**

ఆర్మూర్ మే 05 (ప్రజా దర్బార్ ): మంగళవారం నాడు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి,ని కలిసిన వినయ్ కుమార్ రెడ్డి, మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మరియు కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను వారికి వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,దీనికి వారు తప్పకుండా సహకరిస్తామని ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది. వారితో పాటు పాల్గొన్న ఆర్మూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచులు ఆర్మూరు పట్టణ ముఖ్య నాయకులు మాజీ పిసిసి కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగ గౌడ్, మాజీ ఎంపీటీసీ మజీద్, కౌన్సిలర్ నవీన్, జిమ్మీ రవి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా అటవీ అధికారి బాలమణి



ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్): కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) శ్రీమతి సి.హెచ్ బాలమణి, గారు ఈ రోజు జిల్లా కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అటవీ సంరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాల అమలు, మరియు ఇతర పరిపాలనా విషయాలపై కలెక్టర్ గారికి వివరించారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం కు పటిష్ట భద్రత



**- జిల్లా కలెక్టర్ హరిత**

ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్) మే:05,2026 జిల్లా కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బద్రపరిచిన గోదాం కు పటిష్ట బద్రత కల్పించడము జరుగుతుందని కలెక్టర్ హరిత అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బద్రపరిచిన గోదాం ను నెలవారి తనిఖీలో భాగంగా సందర్శించి సి సి కెమెరాల పని తీరు, గేటుకు వేసిన సిలును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదాం వద్ద పటిష్ట బద్రత కల్పించడం జరుగుతుందని 24 గంటల పాటు సి సి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎన్ని విభాగం సుపరిండేంట్ జమిల్, నాయబ్ తహసిల్దార్ శ్యాంలాల్, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిల్మ్ పోటిలకు దరఖాస్తు స్వీకరణ

**- జిల్లా కలెక్టర్: హరిత**



ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్) మే: 05 2026ఆసిఫాబాద్ జిల్లాలో ఆసక్తి కలిగిన వారు మనవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను జూన్ 30 వరకు సమర్పిం చాలని కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. జాతీయ మనవ హక్కుల కమిషన్ ఆద్వర్యంలో 2026 సంవత్సరానికి షార్ట్ ఫిల్మ్ పోటిలకు దేశ పౌరుల నుండి ఆన్ లైన్ ద్వారా ఎంట్రిలను ఆహ్వానించిందని, కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ పోటీలకు వయస్సు తో సంబంధం లేదన్నారు. ఆసక్తి కలిగిన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటిలలో వేజేతలకు ప్రధమ బహుమతి 2 లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాబై వేలు, తృతీయ బహుమతి లక్ష రూపాయలు, వుందని తెలిపారు

## ఘనంగా ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి జన్మదిన వేడుకలు



చిట్యాల మే 05 (ప్రజాదర్బార్): చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి జన్మదిన వేడుకలను లక్ష్మీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఉరుమడ్ల సర్పంచ్ లు సాగర్ల భానుశ్రీ భిక్షం, మహిపాల్ రెడ్డి, మిర్యాల వెంకటేశం,అందె అండాలు రాములు, మేడి శ్రీలత శ్రీను,ఆవుల సునీత యాదయ్య, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆకస్మిక తనిఖీ



## పెండెన్సీ తగ్గించాలి: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్, మే05 (ప్రజా దర్బార్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మంగళవారం ఘట్‌కేసర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కీసర ఆర్డిఓ రాజేష్ కుమార్‌తో కలిసి కార్యాలయ పనితీరును పరిశీలించిన ఆయన సాదా బైనామా, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సమీక్షించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దారుకు ఆదేశించారు. భూభారతి పోర్టల్‌లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు సూచనలు జారీ చేశారు. పెండెన్సీకి గల కారణాలను అడిగి తెలుసుకుని, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ కు సంబంధించిన వరి కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలి

**బి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఆత్మకూర్ మే 5 (ప్రజా దర్బార్ ) రబీ సీజన్ కు సంబంధించిన వరి కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, ట్రాన్స్పోర్ట్, ఎ.పి.యం లతో వడ్లు కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. గత రబీ సీజన్ లో ఇదే మే, 3 నాటికి వనపర్తి జిల్లాలో 60 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తే ఈ రబీ సీజన్ లో ఇప్పటి వరకు కేవలం 10 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు, అమర్చింత, మదనపూర్, కొత్తకోట మండలాల్లో కోతలు ప్రారంభమై, వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చాయని, కొనుగోలు ఎందుకు ఆలస్య మవుతుందని ఒక్కో ఎ పి.యం వారిగా ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలకు లారీలు రావడం లేదని ఎ.పి.యం. లు కలెక్టర్ దృష్టికీ తీసుకురాగా అక్కడే ఉన్న ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ వెంకటస్వామి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మండలాలకు 40 వాహనాలు పెట్టేందుకు అగ్రిమెంట్ చేసుకున్నారని, మరి వాహనాలు ఎక్కడున్నాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 వాహనాలు పెట్టమని మిగిలినవి వెంటనే పంపిస్తానని కాంట్రాక్టర్ చెప్పారు. మొత్తం వాహనాలు ఫీల్డ్ లో కనిపించ కుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అకాల వర్షాలు పడే ప్రమాదం ఉన్నందున కొనుగోలు కేంద్రానికి వచ్చిన వడ్లు నిబంధనల ప్రకారం తేమ శాతం వచ్చిన వెంటనే తూకం చేసి మిల్లుకు పంపించాలని



సూచించారు. వడ్లు తూకం అయి లారీలో ఎక్కించిన వెంటనే ట్రక్ షీట్ తీసుకొనిట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతులకు ఎప్పటి కప్పుడు డబ్బులు వారి అకౌంట్ లో జమ అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. అకస్మాత్తుగా వర్షాలు పడితే వడ్లు తడిచిపో కుండా అవసరమైన మేరకు టార్పాలిన్లు దగ్గర ఉంచుకోవాలని తెలియ జేశారు. ఎట్టి పరిస్థితు ల్లోను వర్షం వల్ల ధాన్యం తడిచిపోయింది అనేవార్త రాకూడదని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూవినోద్ కుమార్, పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ట్రాన్స్పోర్ట్ అధికారి మానస, డి.సి.ఓ బి.రాణి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డి.యం సివిల్ సప్లై ఆంజనేయులు,ఎ.పి.యంలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం కు రైతులు ముందుకు రావాలి.

**- జిల్లా కలెక్టర్ హరిత**



ఆసిఫాబాద్ : (ప్రజాదర్బార్) మే:05 2026 ఆసిఫాబాద్ జిల్లా రైతులు ఆయిల్ పామ్ కీ అర్హులైన రైతులు ముందుకు రావాలని ఆదిశగా అధికారులు రైతులకు అవగాహన పరచాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం రోజు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన రైతు వారం పై ఆసిఫాబాద్ నియోజక వర్గ స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యు యం. డెవిడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాండే అనిల్, ఆసిఫాబాద్ జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు ఇరుకుల్ల మంగ, కుడ్మేత విశ్వనాద్ , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నదిం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగుకు అనుకూల మైన వాతావరణం ఉ ఒదన్నారు. సాగు నీరు సౌకర్యం కలిగిన రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ కుడా అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చాన్నారు. ఆయిల్ ఫాం సాగు ద్వారా రైతులు అధిక లాబాలను ఆర్జించవచ్చన్నారు. ఆయిల్ ఫాం పంటకు చీడ పురుగులు,పశువులు, కోతుల బెడద ఉండదన్నారు.



సంప్రదాయ పంటలైన పత్తి, వరి కాకుండా ప్రత్యాన్మాయ వంటల సాగు పై దృష్టి సారించాలన్నారు. కూరగాయల పంటలను సాగు చేసి అధిక లాభాలను అర్జించవచ్చన్నారు. ప్రస్తుతము ఇతర దేశాల నుండి వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్నామని అదే ఆయిల్ ఫాం సాగు పెరిగితే ఇక్కడే వంట నునేలు చౌకగా దొరుకుతాయన్నారు. ప్రతి ఒక్కరైతు తమ కుటుంబానికి సరిపడే పంటలను కూరగాయలను పండించు కోవడం ద్వారా ఎలాంటి అనారోగ్య బారిన పడే అవకాసం ఉండదన్నారు. రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు. అధికారులు సలహాలు, సూచనలను పరిగనలోనికి తీసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యామ్నాయ పంటలను వేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్న రైతులను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో రైతులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతా వారోత్సవాలు

**-భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం**

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మే 5: విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా జైనూర్ సబ్ స్టేషన్లో ఆసిఫాబాద్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని కెరమెరి, జైనూర్,సిర్పూర్ (యు) సెక్షన్లకు చెందిన అధికారులు,ఓ అండ్ ఎం సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే,డిఈ (టెక్నికల్ ఌ సేఫ్టీ) సుధాకర్ పాల్గొని సిబ్బందికి ముఖ్య సూచనలు అందించారు. విద్యుత్ సంబంధిత పనులు నిర్వహించే సమయంలో ప్రతి సిబ్బంది తప్పనిసరిగా అన్ని రకాల భద్రతా పరికరాలు వినియోగిస్తూ,నిర్దేశిత భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వేసవి కాలంలో తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ ప్రమాదం ఉండటంతో, పనులను ఉదయం లేదా సాయంత్రం చల్లని సమయాల్లో నిర్వహించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని సీనియర్ ఓ అండ్ ఎం సిబ్బంది,అన్మ్యాన్డ్ సిబ్బందితో భద్రతకు సంబంధించిన



అనుభవాలను పంచుకునే కార్యక్రమం నిర్వహించారు. అలాగే అన్ని సెక్షన్ల అధికారులతో భద్రతా అంశాలపై చర్చించి, మార్గదర్శకాలు వివరించారు.

చివరిగా ఎస్ఈ ఉత్తమ్ జాడే తన సేవాకాలంలో ఎదురైన అనుభవాలను స్పష్టంగా వివరించి,భద్రత పట్ల అప్రమత్తత అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ శ్రీనివాస్,ఏఏఓ తుకారాం, ఏఈలు రమేష్,సాయి కృష్ణ, అఖిల్,లైన్ ఇన్స్పెక్టర్లు,సబ్ డివిజన్ పరిధిలోని ఓ అండ్ ఎం సిబ్బంది, అన్మ్యాన్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రులు

**- స్మార్ట్ సిటీ నిధులు రూ. 84.20 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- పైడిపల్లిలో లబ్ధిదారులకు ఇండ్లను అందజేసిన మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,కొండ సురేఖ**

గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీ డబ్ల్యూ ఎస్ సి సి ఎల్)ఆధ్వర్యం లో బల్దియా పరిధి 29 వ డివిజన్ భద్రకాళి బండ్ (పోతన రోడ్డు వైపు) పై స్మార్ట్ సిటీ నిధులు రూ. 84.20 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తో కలసి ప్రారంభించినారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లోని 3 వ డివిజన్ పైడిపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మంత్రులు గానంగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అభివృద్ధి పాలాలను



అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్/ బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద కార్పొరేటర్ జున్ను షిభారాణి తదితరులు పాల్గొన్నారు.

# హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా ప్రముఖలకు ఆహ్వానం.

కీసర, మే 5, ప్రజా దర్బార్: హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్,మాజీ మంత్రి టి.హరీష్ రావు,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యేలు కె.వివేకానంద, ఎం.కృష్ణరావు తదితరులను ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందాడి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కామసాని బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ పీపీసీని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



కామారెడ్డి, 5మే, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ):కామారెడ్డి జిల్లా, మంగళవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలంలోని పీఏసీఎస్ మాచారెడ్డి పరిధిలో కొనసాగుతున్న పాల్వంచ పీపీసీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భం గా కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగు తుండగా, ఒక లారీ లోడింగ్ పూర్తయినట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ డీసీవో, డీఎంసీఎస్, డీసీఎస్ఓ అధికారులకు తూకం ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతుల ధాన్యం త్వరితగ తిన కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సరిపడా రవాణా సౌకర్యాలు కల్పించి, రైస్ మిల్లుల వద్ద వాహనాల అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పీపీసీల వద్ద అవసరమైన అన్నిమౌలిక వసతులు కల్పించాలని, వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. వరికొనుగోలు పూర్తిగా ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం చేపట్టాల ని, ధాన్యసేతు యాప్లో కొనుగోలు వివరాలను నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. అలాగే కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని, అన్లోడింగ్ అనంతరం వెంటనే ట్రక్ చిట్స్ తీసుకురావాలని, ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యం, ధాన్య కుప్పలను వర్షాల నుండి రక్షించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీవో, డీసీఎస్ఓ, డీఎంసీఎస్, ఎంఎస్ఓ, ఫీల్డ్ ఆఫీసర్, తహసీల్దార్, డీటీసీఎస్, ఏఈఓ, సర్పంచ్, కార్యదర్శి, పీపీసీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

గోవిందరావుపేట,మే 05: (ప్రజాదర్బార్): యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో టోర్నమెంట్ జరగనుంది.

ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, టోర్నమెంట్లో పాల్గొనదలచిన జట్లు 6, 7, 8 తేదీల్లో పస్రా పోలీస్ స్టేషన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంచుతాయని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయిలో ఆడే అవకాశం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. యువతతో




పోలీస్ శాఖ సత్సంబంధాలు పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

# నిరుపేద మహిళలకు అండగా కళ్యాణలక్ష్మి



## - ఎమ్మెల్యే వేముల

చిట్యాల మే 05 (ప్రజా దర్బార్): నిరుపేద మహిళలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అండగా నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలానికి చెందిన 146 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. పేదింటి ఆడబిడ్డలకు కొండంత అండగా కళ్యాణ లక్ష్మీ నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసాను అందిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మీ దరకాస్తు చేయాలంటే ఎమ్మెల్యే సిఫారసు సంతకం ఉండాలని కానీ నేడు ప్రజా పాలనలో దరఖాస్తుని నేరుగా రెవిన్యూ కార్యాలయంలో సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అలాగే చిట్యాల మున్సిపాలిటీ ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ కుమార్, మున్సిపాలిటీ చైర్మన్ అందరిగీతా రమేష్, వైస్ చైర్మన్ కొండబోయిన శ్రీలక్ష్మి సైదులు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్,బొబ్బలి సందీప రాంరెడ్డి, కోనేటి ఎల్లయ్య,దేశపాక లత రాజేష్, జేరిపోతుల సత్యనారాయణ, గాలి యాదమ్మ లింగయ్య, నాగిళ్ళ సుధాకర్, డిప్యూటీ ఎమ్మార్వో విజయ,ఆర్ ఐ జానీ షరీఫ్,ఏఎంసి డైరెక్టర్ కోనేటి యాదగిరి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాస్, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పిషాటి భీష్మారెడ్డి, గుండెబోయిన సైదులు,ఎస్కే ఇబ్రహీం, సిలివేరు శేఖర్, పలు గ్రామాల సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన సాగు వైపు రైతులు మళ్లాలి

**అధికారుల సూచన**

శామీర్ పెట,మే05(ప్రజాదర్బార్): అలియాబాద్ మున్సిపాలిటి రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతు అవగాహన కార్యక్రమంలో అధికారులు ఉద్యాన సాగు ప్రాధాన్యతను వివరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి బి. శ్రీధర్ మాట్లాడుతూ.. వరి వంటి సాంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, పండ్ల తోటలు, పూలు, ఔషధ మొక్కల సాగు చేపడితే రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. పంట మార్పిడి, సూక్ష్మ సేద్యం, సమీకృత వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ డ్రిప్, స్ప్రింకర్ పరికరాలపై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించు కోవాలని సూచించారు. వర్షాధార ప్రాంతాల్లో సూక్ష్మ సేద్యం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిపుణులు పాలీహౌస్, షెడ్ నెట్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ప్రకృతి వ్యవసాయం, తేనెటీగల పెంపకం



వంటి అంశాలపై వివరించారు. సుమారు 250 మంది రైతులు పాల్గొన్న వారికి పథకాల వివరాలు అందజేసి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మెన్ జాము రవి, సీనియర్ శాస్త్రవేత్త, డాక్టర్ మురళీ, డిఎఒ చంద్రకళ, మేడ్చల్ హార్టికల్చర్ ఆఫీసర్ (హెచ్ఎ) వెంకటరమణ, కీసర హెచ్ సి స్వప్నిక, ఉద్యాన విస్తరణ అధికారులు సాగరిక, సంధ్య, ఎఒ రమేష్, ఎఇఒ రవి యాదవ్, సుధీర్ , సురేష్, రైతులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com